ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

భద్రాద్రి కొత్తగూడెం

16

శనివారం 5 ఆగస్టు 2017



రామాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్న దృశ్యం

లక్ష్మీతాయారు అమ్మవారికి విశేష స్నపనం

- దక్షిణ అయోధ్యలో సామూహిక కుంకుమార్చన
- కిక్కిరిసిన భద్రాద్రి ఆలయ ప్రాంగణం

16





రామయ్యకు అష్టోత్తర శత కలశాభిషేకం

భక్తి ప్రపత్తులతో పవిత్రారోపణం



మంత్రి తుమ్మలకు అస్వస్థత

హైదరాబాద్ ఆసుపత్రిలో చేరిక

పరామర్శించిన పలువురు నేతలు


7

గడ్డుకాలం!

వాన జల్లులతో నేలతల్లి తడవాల్సిన కాలం. చేనూ ఊరూ చిత్తడిగా మారాల్సిన సమయం. ఏరువాకతో రైతులు తీరికలేకుండా గడపాల్సిన తరుణం. విత్తనాల నుంచి బయటికి వచ్చిన అంకురాలు నింగికేసి చూసే దృశ్యం. చిగురాకుపచ్చ చీరకట్టి... సిరుల పంటలకు స్వాగతం పలకాల్సిన పొలం. ఒక్కముక్కలో చెప్పాలంటే... ఇది పైరుపచ్చల పిలుపు కాలం. జూన్‌లో మురిపించిన వరుణుడు.. ఆ తర్వాత ముఖం చాటేశాడు. అడపాదడపా వర్షిస్తున్నాడు. ఆరుతడి పంటలకే మేలు చేకూర్చుతున్నాడు. అటు చెరువులు నిండక.. ఇటు వరి సాగు కాక.. వేసిన పంటలను కాపాడుకోలేక రైతులు ఆందోళన చెందుతున్నారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం/కొత్తగూడెం

సెంటర్‌స్ప్రెడ్‌లో



ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో వడబడిన పత్తి చేలో దిగాలుగా రైతు

- ముఖం చాటేసిన వరుణుడు
- అడపాదడపా చినుకులే.. జాడలేని భారీ వర్షాలు
- ఎండుతున్న పెసర, మొక్కజొన్న
- మున్ముందు పత్తికీ పొంచి ఉన్న ముప్పు
- పలుచోట్ల బీళ్లుగానే పొలాలు
- ఇరుజిల్లాల్లో ఇదే దుస్థితి



అశ్వాపురం మండలం తుమ్మల చెరువు ఆయకట్టు పరిధిలో బీళ్లుగా వరి పొలాలు

'ఉపాధి' ఇప్పుడా?

- వానాకాలంలో పనులకు అధికారుల ప్రణాళికలు
- గ్రామాల్లో ప్రచారం.. అన్నదాతల అందోళన
- సాగుకు కూలీల కొరత ఉంటుందని ఆవేదన

11

దళారుల రాజ్యం!

- బ్యాంకుల్లో వారు చెప్పిందే వేదం
- అడుగులకు మడుగులొత్తుతున్న బ్యాంకర్లు
- క్షేత్రస్థాయి పరిశీలనకు మంగళం
- ఇష్టానుసారంగా రుణాల మంజూరు
- జిల్లాలోనూ సత్తుపల్లి ఉదంతాలే

వారు చెప్పిందే వేదం.. ఇచ్చిందే పాస్‌పుస్తకం.. సమర్పించిందే 1-బీ రికార్డు. పరిశీలన ఉండదు. క్షేత్రస్థాయి సందర్శన అంతకన్నా ఉండదు. రుణం ఇచ్చేస్తారు. జీ హుజూర్ అంటారు. ఇదీ జిల్లాలో దళారులకు బ్యాంకర్లు అడుగులకు మడుగులొత్తుతున్న తీరు. రుణం కోసం సామన్యులు బ్యాంకుకు వెళ్తే సవాలక్ష ప్రశ్నలు వేసే అధికారులు దళారులపై కురిపిస్తున్న అవ్యాజ ప్రేమ ఆరోపణలు రేకెత్తిస్తోంది.

- అశ్వారావుపేట

11

అక్రమ రుణాల కేసులో 11 మంది అరెస్టు

- పరారీలో మరో ఇద్దరు
- మొత్తం 32మంది నిందితుల గుర్తింపు
- ఐదు బ్యాంకుల్లో అక్రమాల ఆనవాళ్లు
- కల్లూరు ఏసీపీ రాజేష్

6



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కల్లూరు ఏసీపీ, సత్తుపల్లి సీఐ

ఆన్‌లైన్ రాఖీ



ఏడున అన్నా చెల్లెళ్ల పండుగ

వేల కి.మీ. దూరంలో ఉన్నా మనసుకు దగ్గరే.. ఖండాంతరాల్లో సైతం అనుబంధాలు పదిలమే.. ఇకపై అన్నా చెల్లెలు ఎక్కడ ఉన్నా ప్రేమ ప్రతీకలు పంపలేకపోతున్నామని ఆలోచించాల్సిన పనిలేదు. ఆన్‌లైన్ మంత్రదండానికి ఈ- కామర్స్ తోడవడంతో ఒక్కక్లిక్‌లో మరిచిపోలేని ఆప్యాయతలు సొంతం చేసుకోవచ్చు. రోజులు, గంటలు ప్రయాణించాల్సిన పనిలేకుండానే, ఫ్లైట్లు, రైళ్లలో ముందస్తు టికెట్ల హైరానా అవసరం లేకుండానే రాఖీపండుగను జరుపుకోవచ్చు. ఇంటర్‌నెట్ వేదికగా ఉన్న పలు ఆన్‌లైన్ షాపింగ్ పోర్టల్‌లు ఇందుకోసం ప్రత్యేక ఏర్పాటు చేశాయి.

-ఆంధ్రజ్యోతి, ఖమ్మం

గతంలో రాఖీపౌర్ణమి వచ్చిందంటే చాలు అక్కా, చెల్లెళ్లు ఒక రోజు ముందుగానే అన్నయ్య దగ్గరకు చేరుకునేవారు. పెళ్లయి మెట్టినింటికి వెళ్లిన వారు కూడా అన్నదమ్ముల ప్రేమ కొరకు కష్టాలకు ఓర్చి సుదూర ప్రాంతాలయిన ముంబై, సూరత్, బెంగుళూరు, హైదరాబాద్‌ల నుంచే కాకుండా విదేశాలలో ఉన్నవారు కూడా సోదరులకు రాఖీ కట్టేందుకు స్వగ్రామం చేరుకునేవారు. అలా వచ్చిన వారితో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం ఏర్పడటంతోపాటు ఊరంతా సందడిగా మారేది. కానీ ప్రస్తుతం ఉద్యోగ, వ్యాపార, వృత్తులదృష్ట్యా సమయం లేకపోవడం వంటి కారణాలతో సంస్కృతి కొంచెం కొంచెం మారిపోతూ వచ్చింది. దగ్గరకు వెళ్లి ఆత్మీయతను పంచుకోవాల్సిన రాఖీపౌర్ణమి రోజున కట్టాల్సిన రాఖీని పోస్టులు, కొరియర్ ద్వారా పంపించేవారు. అది కాస్త ఇప్పుడు ఆన్‌లైన్‌గా మారిపోయింది.

ఒక్కక్లిక్‌తో సోదరుడికి రాఖీ

సుదూరంలో ఉన్న సోదరుడికి రాఖీ పంపాల్సి వస్తే ఎక్కడో ఉన్న షాపునకు వెళ్లి దాన్ని కొనుగోలు చేసి పోస్టు లేదా కొరియర్ చేయాల్సి ఉండేది. కానీ ఒక్క క్షణం ఇంటర్‌నెట్‌లో కూర్చుని.. ఆన్‌లైన్‌లోనే రాఖీని సెలక్ట్ చేసుకుని, దాన్ని ఆన్‌లైన్‌ద్వారా తమ సోదరుడి ఇంటికి ఒక్క క్లిక్‌తో పంపించవచ్చు. అందుకోసం నెట్‌లో బోలెడు వెబ్‌సైట్లు ఉన్నాయి.

మొగ్గుచూపుతున్న ప్రజలు

ప్రజలు కూడా ఆన్‌లైన్ షాపింగ్‌కు అలవాటుపడిపోయారు. అందులో భాగంగానే

ఈ- కామర్స్ తోడుగా అనుబంధాల వేడుక
సుదూరాల్లో ఉన్నా చింతలేదిక..
ఒక్కక్లిక్‌తోనే ఆప్యాయతా.. అనురాగం..

కొన్ని ఆన్‌లైన్ వెబ్‌సైట్‌ల వివరాలు మీకోసం

- www.flipkart.com
- www.sendrakizoline.com
- www. rakisale.com
- www.ama_zon.in
- www.raki.rediff.com
- www. onlinerakhigifts.com
- www.snapdeal.com
- www. sendrakhis.com

ఆన్‌లైన్ అనుబంధానికి కూడా అలవాటుపడుతున్నారు. ఎక్కడికో వెళ్లి రాఖీ తీసుకువచ్చి దానిని పోస్టు చేయడం రిస్కుగా భావిస్తున్నారు. ఇంట్లో కూర్చొని ఇంటర్‌నెట్ ఓపెన్ చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో రాఖీని బుక్ చేసి అన్నయ్యలకు, తమ్ముళ్లకు పంపిస్తున్నారు. ఇంటర్‌నెట్‌లో రాఖీలు పంపించే సైట్లు వందల సంఖ్యలో వ్యాపారం చేస్తున్నాయంటే.. వీటి వినియోగం ఎంతగా ఉందో అర్థం చేసుకోవచుఅంతేకాక రాఖీ కొనేందుకు,



గంటల వ్యవధిలోనే ..

పండుగకు ఇంకా 48 గంటల సమయం కూడాలేదు.. అయినా పర్వాలేదు.. ఆన్‌లైన్‌లో అతి వేగంగా రాఖీలు డెలివరీ చేసే పోర్టల్‌లు ఉన్నాయి. నిర్ధేశించిన రుసుం చెల్లిస్తే చాలు.. ప్రపంచంలో ఎక్కడికైనా రాఖీలు పంపుతామంటున్నాయి ఈ-కామర్స్ సంస్థలు. కళ్లెదుట సోదరుడు లేకున్నా.. రెక్కలు కట్టుకుని ఆప్యాయతను తీసుకెళ్లే ఆన్‌లైన్‌లో లాగిన్ అవ్వండి.. ఒక్క క్లిక్‌తో అనుబంధాలను పదిలపర్చుకోండి.

వీడియో కాలింగ్ ఉందిగా..!!

తమ చేతులతో రాఖీ కట్టలేకపోతున్నామని బాధపడాల్సిన పనిలేకుండా వీడియో కాలింగ్ ఆప్స్ ఉండనే ఉన్నాయి. లైవ్‌లో చూస్తూ ఆశీర్వాదాలు కూడా తీసుకోవచ్చు. దీనికి ఉండాల్సిందల్లా నెట్ బ్యాలెన్సే..

రంగురంగులు.. రకరకాలు

ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకం రాఖీలు తయారవుతాయి. గుజరాత్‌ని 'రాఖీల పుట్టిల్లు' అని అంటారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ రాఖీల తయారీ కేంద్రానికి ప్రసిద్ధి. దాదాపు 40 నుంచి 50 కుటుంబాలు రాఖీల తయారీని ఆధారంగా చేసుకొనే జీవనం సాగిస్తున్నాయి.

- 'రేషం రాఖీ'లకు పంజాబ్ ప్రసిద్ధి. ఈ రాఖీలను రేషం అనే దారంతో తయారు చేస్తారు. ఇవి చాలా ఆకర్షణీయంగా ఉంటాయి.
- గుజరాత్‌లో 'సిల్వర్ రాఖీ'లు ఎక్కువగా లభిస్తాయి. ఇవి చూడటానికి బ్రాస్‌లేట్‌లానే ఉంటాయి. వీటిలో కుందన్‌లను, రకరకాల రంగురాళ్లను అమర్చుతారు. ఇవి ఎక్కువ కాలం మన్నుతాయి.
- మైసూర్‌లో గంధంతో చేసిన ప్రత్యేక రాఖీలు అమ్ముతారు. గంధపు పరిమళాలు వెదజల్లే ఈ రాఖీలకు అక్కడ భలే గిరాకీ.
- జరీ రాఖీలు ఎక్కువగా దక్షిణ భారతదేశంలో తయారవుతాయి. తీగలకు వెండి, బంగారు వర్ణంలో ఉండే దారాలను చుట్టి ఆకట్టుకునే రీతిలో వీటిని తయారు చేస్తారు.
- తెలుగు రాష్ట్రాల్లో జరీ రాఖీలనే ఎక్కువగా ఇష్టపడుతుంటారు.

ఉచితంగా ఎస్‌ఎంఎస్‌లు

రాఖీలను పంపలేని వారు సంక్షిప్త ఎస్ఎంఎస్ పంపడానికి వీలుగా పలు రకాల పోర్టల్‌లు అందుబాటులో ఉన్నాయి.

ఉచితంగా ..

అన్నాచెల్లెళ్ల అనురాగం, అనుబంధానికి ప్రతీక రాఖీబంధన్ ఉత్సవం.. సోదరి ప్రేమను చాటే ఈ పండగ ఈనెల ఏడో తేదీన జరుగనుంది. ఈ నేపథ్యంలో విదేశాల్లోని సోదరులకు మీకు నచ్చిన రాఖీని ఉచితంగా బట్వాడా చేయడానికి పలు సంస్థలు ఏర్పాట్లు చేశాయి.

విధి నిర్వహణలో మహిళనని అధైర్యపడలేదు

వాడపల్లి మంజుల, అటవీశాఖ కూసుమంచి రేంజ్ ఆఫీసర్



ఇంటర్వ్యూ Interview

ఆమె ప్రకృతి ప్రేమికురాలు. మొక్కలకేమైనా అయితే విలవిల్లాడుతారు. అందంగా వికసించే పూలు, లతలు పుడమికి అలంకారాలతో పాటు మానవాళికి జీవాన్నిస్తాయంటుంటారు. మొక్కలు నాటి భూమిని హరితవనంలా మారుస్తేనే భవిష్యత్తు.. అంటున్న అటవీశాఖ ఖమ్మంజిల్లా కూసుమంచి రేంజ్ ఆఫీసర్ వాడపాటి మంజులను 'ఆంధ్రజ్యోతి 'ఆత్మీయంగా పలకరించింది. ఆ ముచ్చట ఆమె మాటల్లోనే..

కూసుమంచి

వ్యవసాయ కుటుంబంలో జన్మించా

మాది వ్యవసాయ ఆధారిత కుటుంబం. అమ్మానాన్నలు వ్యవసాయం చేసి కష్టపడి మమ్మల్ని చదివించారు. బడికి వెళ్లొచ్చాక అప్పుడప్పుడు పొలానికి వెళ్లేదాణ్ని. పచ్చని పొలాలు ఎంతో ఆహ్లాదాన్నిస్తాయి. భూమిని నమ్ముకునే రైతుల కష్టాలను చాలా దగ్గరనుంచి చూశా.

2006లో ఉద్యోగం

పీజీ పూర్తి చేశాను. సివిల్స్ ప్రిపేర్ అవుతుండగా అటవీ శాఖలో ఉద్యోగాల నియామకం నోటిఫికేషన్ పడటంతో అప్లై చేయగానే ఉద్యోగం వచ్చింది. 2006లో భద్రాచలంలో ఫస్ట్ పోస్టింగ్ వచ్చింది. తర్వాత కొత్తగూడెం మండలం రామవరంలో చేశాను. ఇటీవల కూసుమంచికి బదిలీపై వచ్చాను. మావారు రాజశేఖర్ ఇల్లందు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో సీఐగా పనిచేస్తున్నారు. చెల్లెలు గోదావరిఖనిలో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తుంది.

రెండుసార్లు ఉత్తమ అవార్డు

విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయడంతో రెండుసార్లు ఉత్తమ అవార్డు లభించింది. అడవులను నరికి పోడుభూములుగా మారుస్తుండటంతో దానిని నిలువరించి మొక్కలు నాటించాం. దీంతో 2014లో అటవీశాఖ ద్వారా రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు, 2016లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా హరితమిత్ర అవార్డు అందుకున్నాను.

ఇబ్బందులు తలెత్తినా ఎదుర్కొన్నా..

ఉద్యోగ నిర్వహణలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాను. అడవులను నరికి పంటలు సాగుచేసుకునేందుకు ప్రయత్నించేవారు. అడ్డుకునేందుకు మహిళను కావడంతో ఒకింత ఇబ్బందిగా ఉండేది. అయినప్పటికీ ధైర్యంగా ఎదుర్కొనేదాణ్ని. ఈక్రమంలో వామపక్షపార్టీల నుంచి పెద్దఎత్తున వత్తిడులు వచ్చేవి. అయినప్పటికి సమర్ధవంతంగా ఎదుర్కొని అడవుల్లో మొక్కలు నాటించా.

ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ ఎంతో ప్రధానం

ఖమ్మం కలెక్టరేట్: 20మంది అంతకంటే ఎక్కువ మంది పనిచేసే సంస్థలకు ఈపీఎఫ్ పథకం వర్తిస్తుంది. అంతకంటే తక్కువ మంది పనిచేసే సంస్థలు ప్రావిడెంట్ ఫండ్ ఆశాఖకు దరఖాస్తుకు చేసుకుని ఈ పథకాన్ని అమలుపరచుకోవచ్చు. సంస్థలో ఉద్యోగంలో చేరిన నాటి నుంచి ప్రావిడెంట్ పండ్‌లో చేరేందుకు అర్హులు. ప్రావిడెంట్ ఫండ్ సభ్యునిగా నమోదయిన తర్వాత పింఛన్, ఇన్సూరెన్స్ ప్రయోజనకాలకు కూడా అర్హత కలిగి ఉంటుంది. ఏపీఎస్ఈ బోర్డు విభజన తరాత (1,2, 1999) జెన్కోలో గానీ, ట్రాన్స్‌కోలో గానీ, 1999 ఫిబ్రవరి 1 వ తేదీన ఆ తర్వాత కానీ ఉద్యోగంలో చేరిన వారికి ఈపీఎఫ్ 1952 పరిధిలోకి తెస్తూ జెన్కో, ట్రాన్స్‌కో ఉత్తర్వులు జారీ చేశాయి. ఈ ఉత్తర్వులు నేరుగా రిక్రూట్ చేసిన వారికి, చనిపోయిన ఉద్యోగుల కుటుంబీలకుల నుంచి నియమించిన వారికి , కాంట్రాక్టు లేబర్, క్యాజువల్ లేబర్, పూర్వపు క్యాజువల్ లేబర్, గ్రామ ఎలక్ట్రిసీటీ వర్కర్ల నుంచి నియమితులైన వారికి, కన్సాలిడేటెడ్ వేతనంపై కాంట్రాక్టు పద్ధతిలో నియమితులైన వారికి వర్తిస్తాయి.



150 ఏళ్లనాటి అంకమ్మతల్లి ఆలయం

అన్నపురెడ్డిపల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురేడ్డిపల్లిలో 150 ఏళ్ల క్రితం నిర్మించిన అంకమ్మతల్లి ఆలయ ఎంతో ప్రశస్త్యమైంది. అమ్మవారు భక్తుల కోర్కులు తీరుస్తూ పూజలందుకుంటోంది. అప్పట్లో గ్రామానికి చెందిన పలగాని చెన్నయ్య సంతానం కోసం అంకమ్మతల్లిని మొక్కుకున్నారు. సంతానం కోసం ప్రార్థించి లక్క విగ్రహలతో తాటాకుల గుడిని నిర్మించారు. గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగి ఆగుడి దేవతా ముర్తులు కాలిపోయాయి. ఆ సమయంలో గ్రామస్థులంతా విరాళాలు సేకరించి సిమెంట్ విగ్రహాలను పునఃప్రతిష్ఠించారు. ఆ విగ్రహాలుజీర్ణోద్ధరణ స్థితికి చెరడంతో 2011 లో గ్రామానికి చెందిన పర్సా వెంకటేశ్వరావు, దార పుల్లారావు విరాళాలు సేకరించి ఆలయం నిర్మించారు. అప్పటి నుంచి ఏటా మే నెలలో పౌర్ణమి నుంచి ఐదు రోజుల పాటు జాతర నిర్వహిస్తారు. జాతర చివరి రోజు గోపయ్య తిరపతమ్మ కల్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ పూజారిగా కాసాని పుల్లయ్య వ్యవహరిస్తున్నారు.



మినీ లోకం



దశలవారీగా అర్హులందరికీ గొర్రెలు

● జిల్లాలో 11,649 మంది లబ్ధిదారుల నమోదు
● రాజీవ్‌గాంధీ హన్మంతు

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: దశలవారీగా అర్హులందరికీ గొర్రెలు పంపిణీ చేస్తామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు పేర్కొన్నారు. జిల్లాలో 11,649 మంది ఈ పథకం కింద నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనలో విడుదల చేశారు. ఈఏడాది 5,524మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను అందచేయనున్నామని, వచ్చేసంవత్సరంలో 5,479మందికి మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పశుసంవర్ధకశాఖ అధికారులు ముందుగా గొర్రెలను పరిశీలన జరిపి, అనంతరం గొర్రెలను కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందని వివరించారు. ఈ సంవత్సరం నిర్ధేశించుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మేలు జాతి గొర్రెలను లబ్ధిదారులకు అందించేందుకు ఏఏ ప్రాంతాల్లో అవి లభ్యమవుతున్నాయో పరిశీలన చేయాలని అధికారులకు చెప్పారు. పరిశీలన చేసిన తదుపరి లబ్ధిదారులకు ఒకసారి చూపించి వారి ఇష్టం ప్రకారమే కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధకశాఖ అధికారులను ఆదేశించినట్లు ఆ ప్రకటనలో తెలిపారు. యూనిట్లు పంపిణీ పక్రియలో పారదర్శకత కోసం జిల్లాలో 140 సొసైటీలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు.

నెలాఖరులోపు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు పూర్తి కావాలి

● అశ్వారావుపేటలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

అశ్వారావుపేట: ఈ నెలాఖరులోపు నియోజకవర్గంలోని నాలుగు గ్రామాలలో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు పూర్తిచేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు.



అశ్వారావుపేట మండలం నందిపాడులో డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

శుక్రవారం చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు, దమ్మపేట మండలంలోని లింగాలపల్లి, అంకంపాలెం, అశ్వారావుపేట మండలంలోని నందిపాడు, ఆసుపాకల్లో నిర్మాణం జరుగుతున్న డబుల్‌బెడ్ రూమ్‌లను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. నెలాఖరులోపు నియోజకవర్గంలోని ఇళ్లను ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆసుపాకలోని డబుల్‌బెడ్ రూమ్ గృహాలను వచ్చే నెలలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈయనతో పాటు ఐటీడీఏ ఈఈ శంకరావు, ఏఈఈ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

వేధింపుల కేసు నమోదు

అశ్వారావుపేటరూరల్: మహిళపై వేధింపులకు పాల్పడిన భర్త, అతడి కుటుంబ సభ్యులపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణంలోని ఫైర్‌కాలనీకి చెందిన అశోక్‌కుమార్, లోహితకు ఐదేళ్ల క్రితం వివాహమైంది. కొంతకాలంగా ఆమెను పలురకాలుగా వేధిస్తున్నారు. దీనిపై బాధితురాలు ఫిర్యాదు చేయటంతో ఎస్‌ఐ బి.సురేశ్‌కుమార్ కేసు నమోదు చేశారు.

బాలల సైన్స్ కాంగ్రెస్‌కు సిద్ధం కావాలి

మొదలైన నామినేషన్ల పర్వం, ప్రాజెక్టుల రూపకల్పనపై దృష్టి పెట్టాలి

జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలి: జిల్లా సమన్వయకర్త సంపత్‌కుమార్

ఆంధ్రజ్యోతి,కొత్తగూడెం: జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్- 2017కు సిద్ధం కావాలని జిల్లా సమన్వయకర్త బి. సంపత్ కుమార్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీతోపాటు ఇతర సంస్థలు కూడా దీనిలో పాలుపంచుకోనున్నాయి. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాల విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి ప్రదర్శనల్లో పాల్గొనటానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే సిద్ధం చేయాలన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ పరిశీలనకు, శాస్త్రీయ పరిశోధన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తూ భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు కావాల్సిన బీజాలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాస్థాయి ప్రదర్శన అక్టోబర్ రెండోవారంలో ఉంటుందని దీనికి సంబంధించిన ప్రధానాంశం, ప్రత్యేక అంశం, ఉపఅంశాలకు సంబంధించి పాఠశాల స్థాయిలో ప్రాజెక్టుల రూపకల్పన పక్రియ పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

తొమ్మిది తులాల బంగారం..రూ.1.40లక్షల అపహరణ

కొత్తగూడెం మేదరబస్తీలో చోరీ

కొత్తగూడెంక్రైం:స్థానిక మేదరబస్తీలో భారీ చోరీ జరిగింది. తొమ్మిది తులాల బంగారం, లక్షా 40వేల నగదు అపహరణకు గురైంది. పగడాల నర్సింహారావు ఐటీసీ సంస్థకు చెందిన ఉత్పత్తులు అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం ఉదయం ఇంటికి తాళం వేసి నర్సింహారావు, భార్య వరలక్ష్మీ మార్నింగ్ వాకింగ్‌కు వెళ్లారు. కిటికీ దగ్గర ఒక రహస్య ప్రదేశంలో తాళం చెవి ఉంచారు. శుక్రవారం వరలక్ష్మీవ్రతం కావడంతో ఇంటిని శుభ్రపరుస్తున్న క్రమంలో బీరువా తెరిచి ఉండటాన్ని గమనించారు. చోరీ జరిగిందని గుర్తించి నర్సింహారావు త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

బాలిక కిడ్నాప్.. యువకుడిపై కేసు

అశ్వారావుపేట రూరల్: ఎనిమిదో తరగతి చదువుతున్న ఓబాలికను కిడ్నాప్ చేయటంతో యువకుడిపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ బి.సురేశ్ కుమార్ వివరాల ప్రకారం. అశ్వారావుపేట పట్టణంలోని దొంతికుంటకు చెందిన సదరు విద్యార్థిని స్థానికంగా పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. అదే ప్రాంతానికి చెందిన రామకృష్ణ ఆమెను వేధింపులకు గురిచేస్తున్నాడు. ఈక్రమంలో గురువారం ఉదయం పాఠశాలకు బయలుదేరిన ఆమెను రామకృష్ణ కిడ్నాప్ చేసి తీసుకెళ్లాడు. దీనిపై విద్యార్థిని కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ బి.సురేశ్‌కుమార్ కిడ్నాప్ కేసు నమోదు చేశారు.

బావిలో పడి యువకుడి మృతి

పొలం పనులకు వెళ్లగా ఘటన ● రూప్లాతండాలో విషాదం

సుజాతనగర్: ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ యువకుడు మృతి చెందాడు. ఈఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో శుక్రవారం జరిగింది. రూప్లాతండాకు చెందిన బి.సంతోష్(18) చేనులో మందులు పిచికారి చేసేందుకు తండ్రి మాన్‌సింగ్, తల్లి సుశీలతో కలిసి వెళ్లాడు. బావినుంచి నీళ్లు అందిస్తున్నాడు. ఈక్రమంలో కాలుజారి బావిలో పడిపోయాడు. కొడుకు రాలేదని తండ్రి బావివద్దకు వెళ్లి చూడగా మునిగి పోయాడు. స్థానికులు బావిలో నుంచి సంతోష్‌ను తీసి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు.

జిల్లా స్థాయి క్రికెట్ విజేత
ఇల్లెందు జట్టు

ఇల్లెందుటౌన్: జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ఇల్లెందు క్రికెట్ జట్టు ఘన విజయం సాధించింది. స్థానిక 24 ఏరియాలోని సింగరేణి గ్రౌండ్‌లో యంగ్‌మెన్ క్రికెట్స్ క్లబ్, ఖమ్మం, కేం క్రికెట్ అకాడమి జట్టుకు మధ్య పోటీ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇల్లెందు 32.1 ఓవర్లలో 146 పరుగులు సాధించి ఆలౌట్ అయింది. బురుగుసాయి 51 పరుగులు, అశోక్ 33 పరుగులు అత్యధిక స్కోర్ సాధించారు. ఖమ్మం జట్టు 112 పరుగులు చేసి ఓటమి పాలైంది.

ఆగిఉన్న లారీని ఢీకొట్టి ఒకరి మృతి

అశ్వాపురం: ఆగిఉన్న లారీని ఢీ కొట్టటంతో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం శివారులో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. జగ్గారం తండాకు చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగి కోట వసంతరావు (65)తన మోపెడుపై తెల్లవారుజామున అశ్వాపురం వచ్చాడు. కుమారుడిని తిరుపతి బస్సు ఎక్కించాడు. తిరిగి ఇంటికి వెళుతు ఒడగా మార్గమధ్యంలో మంచి కంటి నగర్ సమీపంలో పాత పెట్రోలు బంకు వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. లారీ కిందకు దూసుకెళ్లడంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అశ్వాపురం ఎస్‌ఐ సంతోష్ కేసు నమోదు చేశారు.



ఘటన ప్రదేశంలో మృతదేహం

ధ్యాన మందిరంలో సామూహిక కుంకుమార్చన

మణుగూరు రూరల్: పట్టణంలోని శ్రీ కృష్ణ ధ్యాన మందిరంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతం, సామూహిక కుంకమ పూజలు నిర్వహించారు. గీతా ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించడంతో పాటు ఆధ్యాత్మిక ఉపాన్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అనదాన కార్యక్రమం నిర్వహించారు. నెట్టెం రాధాకృష్ణ, రామూర్తి, చంద్రమౌళి, శ్యాంబాబు, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర — గౌతమ్‌నంద
- సీతారామ — ఫిదా

పినపాక మండల అధికారుల సమాచారం

తహసీల్దార్:9652528386
ఎంపీడీవో : 9440906951
ఎంఈవో : 9959087110
సీఐ బయ్యారం : 9440795328
ఎస్ఐ, కరకగూడెం:9440904284
ఎస్ఐ బయ్యారం:9440904283
రేంజ్ అధికారి : 9440816277
విద్యుత్ ఏడీఈ : 9440811536
వెలుగు ఏపీఎం : 9704789715
సీడీపీవో : 7095556826
పీఆర్ ఏఈ : 9959156956
ఇరిగేషన్ ఏఈ : 9652177622
ఐటీడీఏ ఏఈ : 8142574999
వ్యవసాయాధికారి : 72888942

నడక.. నరకమే..?


రహదారిపై బురద

- అధ్వానంగా మునిసిపల్ రోడ్లు
- ఇరుకు వీధుల్లో పిచ్చిమొక్కలు
- రాత్రుళ్లు పాముల సంచారం
- ప్రజల అవస్థలు
- పట్టని అధికారులు

మణుగూరు రూరల్: ప్రభుత్వాలు మారినా...అధికారులు మారినా... మణుగూరు మునిసిపాలిటీ రోడ్ల దుస్థితి మాత్రం మారడం లేదు. మునిసిపాలిటీ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా మారాయి. మరికొన్ని ప్రాంతాల్లోని వీధుల్లో రహదారికిరువైపులా పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి దర్శనమిస్తుండగా, రాత్రి వేళల్లో పాములు తిరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుందరయ్యనగర్, గాంధీనగర్, ఆదర్శనగర్, పాత మణుగూరు, శివలింగాపురంలతో పాటు మరికొన్ని ప్రాంతాల్లోని రహదారుల్లో వర్షం కురిస్తే చాలు అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో వాహనదారులు ఇబ్బంది పడటంతో పాటు, వర్షాకాలం కావడంతో వీధుల్లోని వరదనీటితో గుంతలు ఏర్పడి అపరిశుభ్ర వాతావరణాన్ని తలపిస్తున్నాయి. ఆ గుంతల ద్వారా దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. రహదారుల దుస్థితిని ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షాలకే రహదారులు బురద మయంగా మారుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఈ రహదారులపై నడవాలంటేనే ఇబ్బందిగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ఇక వాహనాల పరిస్థితి మరింత దయనీయంగా ఉంటోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయా ప్రాంతాల స్థానికులు కోరుతున్నారు.


ఇళ్ల చుట్టూ పిచ్చిమొక్కలు


బురదమయమైన రహదారి

సీఐటీయూలో చేరిన ఆర్టీసీ కాంట్రాక్ట్ కార్మికులు


సీఐటీయూలో చేరిన కార్మికులు

మణుగూరు: మణుగూరు ఆర్టీసీ డిపో కాంట్రాక్ట్ కార్మికులు శుక్రవారం సీఐటీయూలో చేరారు. జిల్లా కమిటీ సభ్యుడు రాజేష్ ఆధ్వర్యంలో ఆ యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులతో పాటు ఔట్ సోర్సింగ్ కార్మికులకు బ్యాంక్ వేతనాలు, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత పదేళ్ల నుంచి పనిచేస్తున్న కార్మికులకు ఎటువంటి కార్మిక చట్టాలను అమలు చేయకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, సుదీర్, జయ, నాగలక్ష్మీ, శాంతమ్మ, నరేష్, శ్రీధర్, రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

- తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ


మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

మణుగూరు రూరల్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ ఐక్యరాజ్య సమితి 1982 ఆగస్ట్ 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపాలని నిర్ణయించిన నాటి నుంచి ఏ ప్రభుత్వం ఆదివాసి దినోత్సవాన్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, మేధావులు ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించేల టీఆర్ఎస్ ప్రభుత్వంపై వత్తిడి తేవాలన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- ఎమ్మెల్యే పాయం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం

పినపాక: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం ఏడూళ్లబయ్యారం క్రాసు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జరిగిన కరకగూడెం మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని పార్టీ కార్యకర్తలు, నేతలకు సూచించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు సారా సాంబయ్య, నాయకులు లక్ష్మిరెడ్డి, చిన రామలింగం, ఎఎంసీ వైస్ చైర్మన్ కాంతారావు, జలగం కృష్ణ, సమ్మక్క పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ పూజలు

మణుగూరు రూరల్: శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కాళీమాతాలయం, శ్రీ గాయత్రి దేవి ఆలయం, సాయిబాబా ఆలయాలతో పాటు పలు ఆలయాలకు మహిళలు వెళ్లి పూజలు నిర్వహించారు. ఇళ్లలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను కూడా నిర్వహించారు. పీవీ కాలనీలోని శ్రీ ఓం శక్తి దుర్గాదేవి ఆలయంలో శావణ శుక్రవారం సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో దుర్గాదేవి, అంకాల పరమేశ్వరీలను ప్రత్యేకంగా శాఖాంబరి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలకు ఏరియా పర్సనల్ మేనేజర్, ఆలయ వైస్ చైర్మన్ డా. రాజేంద్రకుమార్ హాజరుకాగా.. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శాఖాంబరి అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేకంగా కుంకుమ పూజలు నిర్వహించారు.

గుండాలలో..

గుండాల: గుండాల మండలంలో వరలక్ష్మీ వ్రతాలను వైభవంగా నిర్వహిం చారు. గుండాల రామాలయం భక్తులతో సందడిగా మారింది. మహిళలు ఇళ్లల్లో వరలక్ష్మీ వ్రతాలు చేసుకున్నారు. వరలక్ష్మీ వ్రతాలతో ఆలయాల్లో సందడి నెలకొంది. మహిళలు భారీగా తరలివచ్చి పూజలు చేశారు.


పీవీ కాలనీ ఆలయంలో శాకాంబరి అలంకారంలో దుర్గాదేవి

మూడు ట్రాక్టర్ల పట్టివేత

భద్రాచలం: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్టు భద్రాచలం పట్టణ ఎస్‌ఐ కరుణాకర్ తెలిపారు. పట్టణంలోని మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నామని ఆయన తెలిపారు. ఆ మూడు ట్రాక్టర్లను స్టేషన్లకు తరలించి. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నేరానికి కేసు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ ఫిదా
- విజయభాస్కర్ మాయామాల్
- గోపాలకృష్ణ గౌతమ్ నంద
- శివం (సారపాక) ఫిదా

దుమ్ముగూడెం అధికారుల సమాచారం

తహసీల్దార్	:7680026361
ఎంపీడీఓ	:9440906956
ఎస్‌ఐ	:9440795307
ఎంఈఓ	:9912170410
రేంజ్అధికారి	:9440810347
విద్యుత్‌శాఖ ఏఈ	:9440811554
మండల ఏఓ	:7288894265
పీఆర్ జేఈ	:9440564966
ఈఓఆర్డీ	:9492091891
ఎక్సైజ్ సీఐ	:9440902683
వెటర్నరీ వైద్యుడు	:9704068729
దుమ్ముగూడెం పీహెచ్‌సీ	:9989027131
నరసాపురం పీహెచ్‌సీ	:8977425496
పర్ణశాల పీహెచ్‌సీ	:9963300896
తాలిపేరు డీఈ	:7075238444
ఇరిగేషన్ ఏఈ	:9100040649
టెలికాం ఏఈ	:9441558855



ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

- భారీ వాహనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

కరకగూడెం: కరకగూడెం నుంచి రంగాపురం వెళ్లే ప్రధాన కూడలిలో విద్యుత్ తీగలు ప్రమాదభరితంగా వేలాడుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు సంవత్సరం క్రితం ఎత్తైన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. కాని ఇరువైపులా విద్యుత్ తీగలు గించడం మరిచారు. దీంతో తక్కువ ఎత్తులోనే తీగలు వేలాడుతున్నాయి. రహదారిపై నిత్యం వందలాది వాహనాలు ప్రయాణం సాగిస్తుంటాయి. భారీ వాహనాలు, తునికాకు బస్తాలతో వరిగడ్డి లారీలు, జేసీబీలు తిరుగుతుంటాయి. ఎత్తైన వాహనాలు వచ్చిన సమయంలో ఆ తీగలు తగులుతాయన్న భయం వెన్నాడుతోంది. తక్కువ ఎత్తులో తీగలు ఉన్న విషయాన్ని గ్రామస్తులు ఎన్నోసార్లు విద్యుత్ అధికారులు చెప్పినా ఫలితం లేదన్న ఆరోపణలు విని పి స్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి రహదారిపై కిందికి ఉన్న విద్యుత్ తీగలను వెంటనే ఎత్తుకు అమర్చాలని ప్రజలు కోరతున్నారు. ఈ విషయమై విద్యుత్తు శాఖ ఏడీ తిలక్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా ఇప్పటి వరకు ఈ విషయం తమ దృష్టికి రాలేదన్నారు. ఇబ్బంది కలిగే విధంగా ఉంటే వెంటనే వాటిని మార్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రాఖీ.. భలే గిరాకీ..

- జోరుగా విక్రయాలు
- షాపుల వద్ద సందడి

చర్ల: చర్లలో రాఖీల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఈ నెల 7న రాఖీపండుగను జరుపుకోనున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్‌లోకి వివిధ రకాల రాఖీలు వచ్చాయి. ఒక్కో రాఖీ రూ.పది నుంచి రూ.150 ధర పలుకు తున్నాయి. మోడల్‌ను బట్టి ధరలు ఉన్నాయి. తహసీల్దార్ కార్యాలయం రోడ్, బస్టాండ్ సెంటర్, పాతచర్లలోని దుకాణాల్లో రాఖీల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. రాఖీలు కొనేందుకు మండలంలోని 14 పంచాయితీల నుంచి వస్తున్నారు. పండుగ నాటికి విక్రయాలు జోరందుకుంటాయని వ్యాపారులు చెబుతున్నారు.



తాళ్ల రూపంలో రాఖీలు

మిఠాయిలకూ పెరిగిన డిమాండ్

రాఖీలు కట్టి తోబుట్టువులకు మిఠాయిలు పంచే సంప్రదాయం ఉన్న రీత్యా మిఠాయిల కొనుగోళ్లకు డిమాండ్ పెరిగింది. దాంతో స్వీట్ షాపుల వద్ద సందడి వాతావరణం కనిపిస్తోంది.



రాఖీలు కొనుగోలు చేస్తున్న దృశ్యం



వివిధ మోడళ్లలో రాఖీలు

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

చర్ల: కమ్యునిస్టులపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ సెంటర్ వద్ద కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి ఏసురత్నం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కమ్యునిస్టుల పాత్రే అధికమని గుర్తు చేశారు. అలాంటి వారిపై ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కమ్యూనిస్టులను హేళన చేసిన వారికే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అలవాల రాజమ్మ, పిల్లి సావిత్రి, చింతల భాస్కర్ , బోళ్ల వినోద్, మచ్చా రమణయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

ఉద్యమంలా హరితహారం: జేసీ

భద్రాచలం: హరితహారాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ రాంకిషన్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని టీఆర్ఎస్ నాయకులు యశోద నగేష్ రైసుమిల్లు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడారు. ఆర్డీవో శివనారాయణరెడ్డి, సర్పంచ్ భూక్య శ్వేత, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. భద్రాచలంలోని ఐకేపీ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ శాఖ అధికారి తాతారావు, ఐటీడీఏ యూనిట్ అధికారులు ఐటీడీఏ ఎస్‌బీఐ బ్యాంకు సిబ్బందితో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి టి.నాగయ్య, చిట్టిబాబు, బ్యాంకు మేనేజర్ రాజారాం కిషోర్, ఈడీసీ కో-ఆర్డినేటరు భరత్‌కుమార్, ఏపీఎం వెంకయ్య, మల్లారెడ్డి, ఐటీడీఏ, ఎస్‌బీఐ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేసీ

విద్యావ్యవస్థను పటిష్ఠ పరచాలి: ఏటీఎఫ్

చర్ల: జిల్లాలో గిరిజన విద్యావ్యవస్థను పటిష్ఠ పరచాలని ఏటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. దశరథం, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సప్కా నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం చర్ల మండల కేంద్రంలో కల్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ హాస్టల్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలలుగా మార్పు చేయడం జరిగిందని అన్నారు. కానీ నేటికీ బోధన సిబ్బందిని ఏర్పాటు చేయలేదని అన్నారు. వివిధ జిల్లా లో పని చేస్తున్న సూపర్ న్యూమరరీ పోస్టుల్లో పనిచేస్తున్న వారిని ఆశ్రమ పాఠశాలకు బదిలీచేయాలని కోరారు.ఏజెన్సీ డీఎస్సీని తక్షణమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోదేబోయిన జయబాబు, కల్లూరి కృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏటీఎఫ్ నేతలు

కేసీఆర్... నోరు అదుపులో పెట్టుకో: కూనంనేని

భద్రాచలం: రాష్ట్రాన్ని నియంతలా పాలిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాచలంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులను దుర్భాషలాడిన కేసీఆర్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. నీచమైన భాష వాడే సంస్కృతి కమ్యూనిస్టులకు లేదన్నారు. సకల జనుల కృషితో తెలంగాణ సాధించుకున్నామని, అది మరచిన కేసీఆర్ నియంతలా వ్యవహరిస్తున్నాడన్నారు. బంగారు తెలంగాణ అంటూ మూడేళ్ల మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టిన కేసీఆర్ ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం చేస్తున్నాడన్నారు. నోటికి ఏది వస్తే అది



మాట్లాడుతున్న కూనంనేని

మాట్లాడటం సిగ్గు చేటన్నారు. విమర్శలకు సమాధానం చెప్పే స్థితిలో కేసీఆర్ లేరని, విమర్శలకు భయపడి అడిగిన వారిని అణగదొక్కేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై నిర్బంధకాండ విధించడం దారుణమన్నారు. ఎన్నో త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ అసమర్థత వల్ల ప్రజలకు మూడేళ్లయినా కష్టాలు తీరలేదన్నారు. కమ్యూనిస్టులపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కమ్యూనిస్టులకు ప్రజలే పెద్ద అండ అని, అందుకే ప్రజల కోసం చావడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజాపోరాటాలే కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, నేతలు తమ్మళ్ల వెంకటేశ్వరరావు సునీల్, నాయుడు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షలు ప్రారంభం

బూర్గంపాడు: ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కోరుతూ.. శుక్రవారం ఎంఆర్ పీఎస్ ఆధ్వర్యంలో బూర్గంపాడులో దీక్షలు ప్రారంభించారు. దీక్షలను ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ దేపంగి రమణయ్య మాదిగ ప్రారంభించి మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఉన్నా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీ యమన్నారు. ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని వీడి పార్లమెంటు సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మందా నాగరాజు, మండల అధ్యక్షుడు ఇరుగు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కొమ్ము పాపయ్య పాల్గొన్నారు. సీపీఎం మండల కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు.



దీక్షల దృశ్యం

కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో 25కిలోల గంజాయి పట్టివేత

నాలుగు రోజుల వ్యవధిలో రెండో స్వాధీనం

ఖమ్మం క్రైం: కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో అక్రమంగా రవాణా చేస్తున్న 25 కిలోల గంజాయిని ఖమ్మం రైల్వే పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. గత నెల 31వ తేదీన ఇదే రైలులో 15 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణాపై నిఘా వేసిన రైల్వే పోలీసులు ప్రత్యేక బృందాలుగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. రోజువారి తనిఖీల్లో భాగంగా ఖమ్మం జీఆర్పీ ఎస్ఐ బి. రవికుమార్, కానిస్టేబుళ్లు సతీష్,శ్రీనివాస్‌లతో కలిసి కోణార్క్ ఎక్స్ ప్రెస్‌లో తనిఖీ చేస్తుండగా మధిర స్టేషన్ దాటిన తరువాత ఎస్-3 కోచ్‌లో ఉన్న ట్రావెలర్ బ్యాగు, మరొక సూట్‌కేస్ కనిపించింది. వాటిని పరిశీలించగా 25 కిలోల గంజాయి లభించింది. పకడ్బందీగా సీల్ చేసిన ప్యాకెట్లలో ఈ గంజాయిని కనుగొన్నారు. పక్కబోగీలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న హైదర్ నిరంజన్ అలీని అదుపులోకి తీసుకోగా గంజాయి రవాణా చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. గంజాయిని, నిందితుడినిరైల్వే పోలీస్ స్టేషన్‌కు తీసుకు వచ్చారు.

కార్డన్ సెర్చ్ సత్ఫలితాల్నిస్తోంది

● రైల్వే డీఎస్పీ శ్రీనివాస్

గంజాయి అక్రమ రవాణా అడ్డుకునేందుకు రైల్వే డీజీ కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు చేపట్టిన కార్డన్ సెర్చ్ సత్ఫలితాల్నిస్తోందని కాజీపేట డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ అన్నారు. ఖమ్మం రైల్వే పోలీస్ స్టేషన్‌లో సీఐ చంద్రభానుతో కలిసి శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 1'నుంచి చేపట్టిన చర్యల ఫలితంగా ఇప్పటి వరకు దాదాపు 100కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఖమ్మం, వరంగల్, కాజీపేటలలో ఈ గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. శుక్రవారం హైదర్ నిరంజన్‌అలీ 25 కిలోల గంజాయిని రవాణా చేస్తుండగా మధిర స్టేషన్ దాటిన తరువాత ఎస్-3 భోగీలో పట్టుకున్నామన్నారు. గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని విచారించగా గాజువాకలో హోటల్‌లో పనిచేస్తుంటానని, బరంపురంలో తక్కువ ధరకు గంజాయిని కొని ముంబాయికి తరలిస్తుంటానని వివరించాడన్నారు. ఈ నేపథ్యంలో రైళ్లలో తనిఖీలు కట్టుదిట్టం చేస్తామన్నారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

అక్రమ రుణాల కేసులో 11మంది అరెస్టు

● పరారీలో ఇద్దరు నిందితులు
● మరో 19మందిపై త్వరలో విచారణ
● కల్లూరు ఏసీపీ ప్రకటన

సత్తుపల్లి: నకిలీ పాస్‌పుస్తకాలతో రుణాలు పొందిన ఘటనలో శుక్రవారం 11 మంది నిందితులను అరెస్టు చేశామని, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని కల్లూరు ఏసీపీ బల్లా రాజేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. కాగా మరో 19 మందిపై విచారణ జరపాల్సి ఉందన్నారు. అక్రమాలపై వీరి పాత్ర ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు మేనేజర్ కోండ్రు ప్రసాద్, అటెండర్ ముత్యాలరావు వారి ఇళ్ల వద్ద, మిగతా 9మందిని సత్తుపల్లిలోని నాగరాజు హోటల్ సమీపంలో అరెస్టు చేసినట్లు తెలిపారు.

అరెస్ట్ అయిన వారు వీరే

అరెస్టయిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముష్టిబండకు చెందిన అడపాప్రవీణ్, ఇదేగ్రామానికి చెందిన కూకలకుంట శ్రీనివాసరావు, దమ్మపేట మండలం కొమ్ముగూడేనికి చెందిన నారపోగు నాగరాజు, దమ్మపేట మండలం రామచంద్రాపురానికి చెందిన మన్నే హరికిషోర్, పెనుబల్లి మండలం ఏరుగట్లకు చెందిన బొంతు వెంకటేశ్వరరావు, సత్తుపల్లికి చెందిన ఎలికే నాగేందర్; సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన కోటమర్తి సుజాతరావు, ముష్టిబండకు చెందిన చేబ్రోలు రామకృష్ణ, సత్తుపల్లికి చెందిన తుర్లపాటి నాగేశ్వరరావు, బ్యాంకు అటెండర్ దుంప ముత్యాలరావులను పోలీసులు అరెస్టు చేశామన్నారు. వీరిపై 420, 465, 466, 468, 471, 472,474, 476, 409, 120(బీ) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీస్టాంప్‌లు, పాస్‌పుస్తకాలు

అయిదు బ్యాంకుల్లో నకిలీ పాస్‌పుస్తకాలు

సత్తుపల్లి ఐవోబీలో నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లతో రుణాలు పొందారంటూ సత్తుపల్లి తహసీల్దార్ దొడ్డే పుల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు ప్రారంభించామని ఏసీపీ రాజేష్ తెలిపారు. ఐవోబీలో పెద్ద సంఖ్యలో నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు బయటపడటంతో సత్తుపల్లిలోని అన్ని బ్యాంకులను తనిఖీ చేసామన్నారు. నకిలీ పుస్తకాలు, పహణీలు, స్టాంపులు తయారు చేయటం, ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేసిన వారిని గుర్తించామన్నారు. ఈఅక్రమాల్లో 32 నిందితులను గుర్తించగా మరో 19మందిని విచారించాల్సి ఉందన్నారు. రుణాలు ఇప్పించటంలో నకిలీ, ఫోర్జరీ తదితర నేరాలకు పాల్పడిన వారితో పాటు రుణ గ్రహీతలందరిపైనా కేసులు నమోదు చేస్తామని ఏసీపీ తెలిపారు. ఈ సమావేశంలో సత్తుపల్లి సీఐ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

నకిలీ పాస్‌పుస్తకాల జిరాక్స్‌లు తీసుకున్న అధికారులు

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లిలో గురువారం ప్రత్యేక బృందాలు ఎస్‌బీఐ(ఏడీబీ), ఆంధ్రాబ్యాంకు, యూనియన్‌బ్యాంకులలో బయటపడిన నకిలీ పాస్‌పుస్తకాల ఫైళ్లను జిరాక్స్ తీసుకున్నారు. వారం రోజుల తనిఖీల్లో ఐవోబీ-543, సిండికేట్-127, యూనియన్- 87, ఎస్‌బీఐ(ఏడీబీ)-9, ఆంధ్రాబ్యాంక్-18 చొప్పున నకిలీ పాస్తుకాలతో రుణాలు పొందినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకూ 784 నకిలీ పాస్‌పుస్తకాలను గుర్తించారు. వాటి ఫైళ్ల జిరాక్స్‌లను స్వాధీనం చేసుకున్నారు. నకిలీ డాక్యూమెంట్ల ద్వారా రుణాలు పొందిన వారిలో ఎక్కువ మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలానికి చెందిన వారని అధికారులు నిర్ధారించారు. సత్తుపల్లితో పాటు నియోజకవర్గంలోని పెనుబల్లి, కల్లూరు, వేంసూరు, తల్లాడ మండలాల్లోని పలు బ్యాంకుల్లో అధికారులు దాడులు చేయనున్నట్లు సమాచారం.

పినపాక తహసీల్దార్

హఠాన్మరణం



ప్రసాదరావు (ఫైల్)

మార్నింగ్ వాక్ చేస్తూ గుండెపోటుతో మృతి

ఉద్యోగోన్నతి వచ్చిన మూడురోజుల్లోనే విషాదం

కొత్తగూడెంక్రైం/పినపాక: ఉద్యోగోన్నతి వచ్చిన మూడురోజుల్లో ఆయన్ను మృత్యువు వెంటాడింది. రెవెన్యూశాఖలో చైన్‌మెన్ స్థాయి నుంచి తహసీల్దార్‌గా ఎదిగారు. వృత్తిలో నిబద్ధతపాటిస్తూ, ఉద్యోగులకు వెన్నుదన్నుగా ఉండే పొన్నెకంటి ప్రసాద రావు(57) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందటం తీవ్ర విషాదాన్ని నింపింది.కొత్తగూడెం రామాంజనేయ కాలనీలో నివాసముండే ప్రసాదరావు ఈ నెల ఒకటిన పినపాక మండల తహసీల్దార్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ముక్కు సూటితనం.... ఎవరికీ నెరవని వైనంతో కిందిస్థాయి ఉద్యోగి నుంచి ప్రతీ ఒక్కరినీ పలకరిస్తూ తనకంటూ ప్రత్యేక ముద్రవేసుకున్నారు. సింగరేణి ప్రకాశం స్టేడియంలో ఉదయం వాకింగ్ చేస్తుండగా గుండెనొప్పితో కుప్పకూలి పోయారు. స్నేహితులు స్థానిక సింగరేణి ప్రధానఆసుపత్రికి తరలించారు. ప్రసాదరావుకు చికిత్స అందిస్తుండగా మృతి చెందారు. ప్రసాదరావుకు భార్య కమలకుమారి, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టరు గోపాల కృష్ణ, పినపాక ఎంపీడీవో రమేష్, సీఐ జయపాల్‌రెడ్డి, ఎస్ఐ సతీష్, పలువురు అధికారులు సంతాపం ప్రకటించారు.

ఆస్తి కోసం పన్నాగం

● రక్త సంబంధాన్ని మరచిన బంధువులు
● దొంగ ఆధార్ కార్డు సృష్టి.. పాఠశాల రిజిష్టర్‌లో పేరు మార్పిడి
● తండ్రి అంత్యక్రియలకూ దూరంగా ఉంచిన వైనం
● నారంవారిగూడెంలో దారుణం.. గ్రామస్థుల జోక్యంతో వెలుగులోకి..

అశ్వారావుపేట:బంధువులే.... ఓ కుటుంబానికి వారసుడిని మార్చివేశారు. అతడి పదెకరాలను కాజేసే ప్రయత్నానికి పాల్పడ్డారు. ఈసంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీలో ఆలస్యంగా వెలుగుచూసింది. గ్రామస్థుల జోక్యంతో సంఘటనపై అసలు వారసుడితో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సంఘటన వెలుగులోకి వచ్చింది. నారంవారిగూడెం కాలనీలో మనుగొండ రాములు(వికలాంగుడు), సత్తెమ్మ దంపతులు. వీరికి నాగరాజు అనే కొడుకు ఉన్నాడు. చిన్నప్పుడే తల్లి సత్తెమ్మ మృతిచెందింది. తండ్రి రాములు అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం రామకృష్ణాపురంలో నివాసముంటున్న అతడి మేనమామ తీసుకెళ్లి పెంచుకుంటున్నాడు. రాములు పేరుతో స.నెం.385లో 10 ఎకరాల భూమి ఉంది. తల్లి చనిపోవడంతో కుమారు మేనమామ ఇంటివద్ద ఉండటం... ఇటీవలే రాములకు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఈనేపథ్యంలో రాములు సోదరి కుటుంబ సభ్యులైన కొందరు అతడిని దమ్మపేట మండలంలోని మొండివర్రెలో ఉంచి చికిత్స చేయించారు. తండ్రి ఎక్కడ ఉన్నది నాగరాజుకు తెలియనివ్వలేదు. ఆరోగ్యం విషమించి రాములు చనిపోయాడు. నాగరాజును పిలిచి మీ తండ్రి వైద్యానికి రూ. నాలుగు లక్షలు ఖర్చు అయ్యిందంటూ బలవంతంగా ప్రామిసరీ నోట్‌పై సంతకం చేయించుకున్నారు. తండ్రి చనిపోతే తల కొరివి పెట్టేందుకు వస్తే అప్పులవాళ్లు నిలదీస్తారు అని బెదిరించి అతడిని గ్రామంలోకి రాకుండా చేశారు. మేనత్త కుటుంబ సభ్యులే రాములకు అంత్యక్రియలు చేశారు. నాగరాజు ఇక్కడ ఉండటం లేదని ప్రచారం చేశారు. అతడి పేరు మీదు ఒక నకిలీ అధార్ కార్డును సృష్టించారు.నారంవారిగూడెం పాఠశాలకు వెళ్లి నాగరాజు స్టడీ సర్టిఫికేట్ కావాలంటూ దరఖాస్తు చేసి, తండ్రి పేరును మార్చి ధృవీకరణ పత్రాన్ని పొందారు.

అడ్డగించిన గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు

ఈ మొత్తం తతంగం వెనుక రాములు పేరిట ఉన్న 10 ఎకరాల భూమిని నాగరాజుకి కాకుండా అదే ఇంటిపేరుతో ఉన్న మేనత్త అల్లుడు మనుగొండ రాంబాబు కుటుంబ సభ్యులు కాజేయాలనే ప్రయత్నంతోనే ఇవన్నీ సృష్టించినట్టు గ్రామస్థులు గుర్తించారు. నాలుగు లక్షలు అప్పు ఉన్నావంటూ తనను బెదిరించడంద్వారా తండ్రి అంత్య క్రియలకు రానీయకుండా రాంబాబు అడ్డుకున్నట్టు నాగరాజు విలేకరుల ఎదుట వాపోయాడు. గ్రామస్థుల సహాయంతో పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. పోలీసుల హెచ్చరికతో రాంబాబు కుటుంబ సభ్యులు దిగి వచ్చి.... గ్రామంలో పెద్దలను ఆశ్రయించారు. వారు పంచాయితీ చేశారు. రాములు పేరుపై ఉన్న పది ఎకరాల భూమిని నాగరాజుకు అప్పగించాలని లేకుంటే పోలీస్ కేసు తప్పదంటూ హెచ్చరిండంతో రాంబాబు వెనక్కు తగ్గి.. అందుకు అంగీకరించాడు.



పాఠశాల రిజిస్టర్‌లో పేర్లు మార్పిడికి యత్నం



బాధితుడు నాగరాజు



నాగరాజు పేరుతో ఏపీలో సృష్టించిన ఆధార్‌కార్డు

ఎస్ఐ ఏమంటున్నారంటే..

దీనిపై ఎస్ఐ సురేష్‌ను వివరణ కోరగా వారసుడిని మార్చేందుకు ప్రయత్నించారనే విషయమై నారంవారిగూడెం గ్రామస్థులు కొందరు తనను కలిశారు. లిఖితపూర్వకంగా పిర్యాదు ఇవ్వలేదని, ఇస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

జీవితంపై విరక్తితో..

యువకుడి ఆత్మహత్య



శంకర్ మృతదేహం

జూలూరుపాడు: జీవితంపై విరక్తి చెంది ఓయువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగింది. జూలూరుపాడు మండలంలోని మాచినేని పేటతండా పంచాయతీ పరిధిలోని పెద్దతండా గ్రామానికి చెందిన భూక్య శంకర్ (22) కొత్తగూడెంలోని ఓ బారు షాపులో గుమ్మస్తాగా పని చేస్తున్నాడు. కొన్ని రోజులుగా పనికి వెళ్లకుండా తనలో తాను బాధపడుతున్నాడు. తనకు బతకాలని లేదని, జీవితంపై విరక్తి పుడుతుందని చచ్చిపోతానంటూ తల్లి సాల్కీతో అంటుండేవాడు. ఈక్రమంలో యువకుడికి తల్లి ధైర్యం చెప్పింది. అయినా కొడుకు ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. ఈ నెల 3వ తేదీన రాత్రి శంకర్ బయటికి వెళ్లాడు. జేబులో ఉన్న పరుసును తల్లికి ఇచ్చి వెళ్లాడు. అర్ధరాత్రి అయినా ఇంటికి తిరిగిరాక పోవడంతో సాల్కీ బంధువులకు ఈ విషయాన్ని తెలిపింది. శంకర్ కోసం గ్రామంలో మొత్తం వెతికినప్పటికి కన్పించలేదు. శుక్రవారం ఉదయం పంచాయతీ కార్యాలయ సమీపంలో జామాయిల్ తోటలో యువకుడి మృతదేహం లభించింది. పక్కనే పురుగుల మందు డబ్బా ఉంది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు ఎస్ఐ కేసు నమోదు చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్నేక్కు లేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19-మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	04


సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

● తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
● 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
● 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
● ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
● 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
● 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
● సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	08
వందగదుల సదనం	62	21
శ్రీరామ సదనం	18	06
టీటీడీ సదనం	26	16
సౌమిత్రి సదనం	30	11

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

● భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

మంత్రి తుమ్మలకు అస్వస్థత

హైదరాబాద్ ఆసుపత్రిలో చేరిక
పరామర్శించిన పలువురు నేతలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి- ఖమ్మం)
రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్‌లోని తన నివాసంలో అస్వస్థతకు గురయ్యారు. రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆయన శనివారం మధ్యాహ్నం అస్వస్థతకు గురవడంతో ఆయనను సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. తుమ్మల ఆరోగ్యం బాగానే ఉందని, రెండు రోజుల చికిత్స అవసరమని యశోద ఆసుపత్రి వైద్యులు ప్రకటించారు. తుమ్మల అస్వస్థత గురయ్యారన్న తెలుసుకుని.. ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ బుడాన్ బేగ్, టీఆర్ఎస్ నేత పోట్ల నాగేశ్వరరావు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తో పాటు ఇరుజిల్లాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.





తుమ్మల నాగేశ్వరరావును పరామర్శించడానికి వచ్చిన పోచారం, నాయిని, బేగ్, నామా, పోట్ల

ప్రభుత్వ పథకాల్లో 'డబుల్' ప్రతిష్టాత్మకం

● పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ● వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట నాయకులతో కలిసి పరిశీలన

ఖమ్మం కమాన్‌బజార్: ప్రభుత్వ పథకాల్లో డబుల్‌బెడ్‌రూం పథకం ఎంతో ప్రతిష్టాత్మకమైందని రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట నియోజ కవర్గ ప్రజా ప్రతినిధులు, అధికారులతో ఖమ్మం జిల్లా ఖమ్మంలోని వైఎస్ఆర్ నగర్‌లో నిర్మాణమవుతున్న డబుల్‌బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు. డబుల్ ఇళ్ల నిర్మాణంలో ఖమ్మం ఆదర్శంగా నిలుస్తుందని వాటి నమూనాలను ఆధారంగా నర్సంపేటలో నిర్మించునున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వాలు పేదోడి ఇంటి నిర్మాణంలో అనేక అవకతవకలకు పాల్పడ్డారన్నారు. దీంతో ఎక్కడాలేని విధంగా అర్హులైన పేదవారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్ల ప్రభుత్వమే కట్టించి ఇస్తుందన్నారు. ఆయన వెంట వరంగల్ జిల్లాపరిషత్ చైర్మన్ వెంకటనారాయణరావు, నర్సంపేట ఆర్డీవో ఎన్.రవి, కమిషనర్ మల్లిఖార్జున్, పంచాయతీరాజ్ డీఈ నాగరాజు, కార్పొరేటర్లు ఉన్నా రు. ఈకార్యక్రమంలో



ఖమ్మంలో డబుల్ ఇళ్లు పరిశీలిస్తున్నబృందం

ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారా యణ, మేయర్‌పాపాలాల్, ఏఎంసీ చైర్మన్ జి.కృష్ణ, కార్పొరేటర్లు చావా నారాయణరావు, కమర్తపుమురళి, పగడాల నాగరాజు, నాయకులు బీరెడ్డి నాగచంద్రా రెడ్డి, డి.తిరుపతిరావు, పొదిల పాపారావు, చిలకల వెంకటేశ్వర్లు, తిప్పట్ల నర్సింహారావు, సుంకరివెంకన్న, సింహాద్రి, ఆర్‌అండ్‌బీ డీఈ ధనుంజయ్, డీఈ యుగంధర్, జేఈలు లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: ఖమ్మం జిల్లా ఖమ్మంరూరల్ మండలంలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దత్తత గ్రామమైన మద్దులపల్లిలో నూతనంగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను శుక్రవారం రాష్ట్ర సివిల్ సప్లయ్ చర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా లబ్దిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం అర్హులైన పేదలందరిని ఆదుకుంటుందని తెలిపారు. గతంలో ఏప్రభుత్వంచేయని విధంగా అనేక సంక్షేమ పథకాలను టీఆర్ఎస్ ప్రభుత్వం చేడుతున్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు అందించడం టీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ కృష్ణ, మేయర్ పాపాలాల్, బీరెడ్డి నాగచంద్రారెడ్డి పాల్గొన్నారు.


టెట్ ఫలితాల విడుదల

ఖమ్మంఎడ్యుకేషన్: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీఎస్ టెట్- 2017) ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఖమ్మం జిల్లాలో పేపర్-1కు 10,093 మంది హాజరుకాగా 5,962 మంది ఉత్తీర్ణులయ్యారు. 59.07శాతం ఉత్తీర్ణత సాధించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,543మంది హాజరు కాగా 1,218 మంది (47.90శాతం) ఉత్తీర్ణత సాధించారు. పేపర్-2 పేపర్‌సోషల్‌కు ఖమ్మంజిల్లాలో 8,692 మంది హాజరుకాగా 2,049మంది(23.57శాతం) ఉత్తీర్ణత సాధించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 3,770 మంది హాజరుకాగా 830మంది (22.02 శాతం) ఉత్తీర్ణత సాధించారు. గణితం, సైన్సు పేపర్-2 కు ఖమ్మంజిల్లాలో 8,243 మంది హాజరుకాగా 1,788 మంది(21.69శాతం) ఉత్తీర్ణత సాధించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,746 మంది హాజరుకాగా 684 మంది (24.91శాతం) ఉత్తీర్ణత సాధించారు.

నేడు, రేపు విలేకరులకు శిక్షణ తరగతులు

ఖమ్మం కలెక్టరేట్: రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల విలేకరులకు వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమాలను శని, ఆదివారాలు నిర్వహించనున్నట్లు మీడియా అకాడమీ కార్యదర్శి బి రాజమౌళి తెలిపారు. ఉదయం 10గంటలకు ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఈ శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీనికోసం ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో విలేకరులకు సమాచారాన్ని అందించినట్లు వివరించారు. విలేకరులు తమ పేర్లను ముందుగానే సమాచారశాఖ కార్యాలయంలో నమోదు చేసుకుని శిక్షణ తరగతులకు హాజరై వాటిని సద్వినియోగం చేసుకోవాలని అకాడమీ కార్యదర్శి రాజమౌళి కోరారు.

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు..
కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall

ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు





'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగు బంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!
=======
టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయంట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను
తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను
రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?


జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి
1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి
1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? :
కూతురు
జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి
జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి



రైతుల పేరిట ఎరువుల తరలింపు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జీలుగుమిల్లి నుంచి అశ్వారావుకు రవాణా

వాహనం తనిఖీ చేసిన వ్యవసాయాధికారులు



ఎరువుల ట్రాక్టరును తనిఖీ చేస్తున్న ఏవో పార్వతి

జీలుగుమిల్లి: పశ్చిమగోదావరి జిల్లా జీలుగుమిల్లి నుంచి రైతుల పేరిట అశ్వారావుపేట మండలం అనంతారం శుక్రవారం ఎరువులను తరలిస్తున్నారు. ఈక్రమంలో మార్గంమధ్యలో వ్యవసాయాధికారిణి కె.పార్వతి ట్రాక్టర్‌ను తనిఖీ చేసి వివరాలు సేకరించారు. జీలుగుమిల్లికి చెందిన ఒక వ్యాపారి వద్ద నుంచి ఐదుగురు రైతుల పేరున 20.0.13ఎరువు 50బస్తాలు (ఒక్కొక్క బస్తా 50 కిలోలు), యూరియా 50 బస్తాలు (ఒక్కొక్క బస్తా 50 కిలోలు) తరలిస్తున్నారు. ఒక్కొక్క రైతు పేరిట రూ.11,650 చొప్పున బిల్లు ఉంది. మొత్తం ఐదు బిల్లులు కలిపి రూ.58,250 విలువైన ఎరువులను తరలిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వీటిని తరలిస్తున్నట్టు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కామయ్యపాలెంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన డీసీఎంఎస్ ఎరువుల దుకాణం ఉండగా దానిని కాదని మరో ఏడు కిలోమీటర్ల దూరంలోని జీలుగుమిల్లికి చెందిన ఎరువుల దుకాణం వద్ద రైతులు ఎరువుల్ని కొనుగోలు చేయడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలా ఎరువులను తరలించడంలో ఇరు రాష్ట్రాల వ్యాపారులు కుమ్మక్కు అయినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎరువుల డీలర్ వద్ద రైతులు ఎరువులు కొనుగోలు చేయాలంటే ఆధార్ నంబరు, బయోమెట్రిక్, ఈ-పాస్ తప్పని సరిగా నిర్ధారించాల్సి ఉంది. పక్క రాష్ట్రాన్ని దాటి కుక్కునూరు వేలేరుపాడు మండలాల రైతులకు ఎరువులు వెళ్లాలన్నా రైతులు పొలం ఆధారిత జిరాక్సు పత్రాల నకలు ఉండాల్సి ఉంది. ఈ విషయమై మండల వ్యవసాయాధికారిణి అడగ్గా ఎరువులు నిబంధనల ప్రకారం తరలిస్తున్నారా.. లేదా అనేది విచారించాల్సి ఉందని, బిల్లులకు సంబంధించిన రైతుల వివరాలు సేకరిస్తున్నట్టు తెలిపారు.

మంత్రి తుమ్మలను ఫోన్‌లో..
పరామర్శించిన ఎమ్మెల్యే జలగం



ఆంధ్రజ్యోతి,కొత్తగూడెం: ఆర్‌అండ్‌బీశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటం తెలిసిందే. విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావు తుమ్మల ఆరోగ్య పరిస్థితిని ఫోన్‌లో వాకబ్ చేశారు. మంత్రి వ్యక్తిగత సిబ్బందితో మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే జలగం ఆకాంక్షించారు.

దళారుల రాజ్యం!

- బ్యాంకుల్లో వారు చెప్పిందే వేదం
- అడుగులకు మడుగులొత్తుతున్న బ్యాంకర్లు
- క్షేత్రస్థాయి పరిశీలనకు మంగళం
- ఇష్టానుసారంగా రుణాల మంజూరు
- జిల్లాలోనూ సత్తుపల్లి ఉదంతాలే

అశ్వారావుపేట: బ్యాంకుల్లో రుణాల మంజూరులో దళారుల(బ్రోకర్లు)దే హవా కనిపిస్తోంది. ముఖ్యంగా పంట రుణాల్లో అయితే వారు ఆడిందే ఆటగా సాగుతోంది. క్షేత్రస్థాయిలో భూములు, పంటలు, విస్తీర్ణం, పట్టాదారు పాస్‌పుస్తకాలను పరిశీలించి రుణాలు ఇవ్వాల్సిన ఫీల్డ్‌ఆఫీసర్లు అటువైపు కూడా చూడటం లేదు. మధ్యవర్తులు చెప్పిన వారికే విచ్చలవిడిగా రుణాలను మంజూరు చేస్తున్నారు. ఇటీవల ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఐవోబీలో రుణమాయ వెలుగు చూసింది. ఈనేపథ్యంలో జిల్లాలో కూడా గతంలో అదే తరహా దందా సాగింది.. సాగుతోంది. జిల్లాలోని దమ్మపేట, అశ్వారావుపేట, టేకుపల్లి, ఇల్లెందు, చంద్రుగొండ మండలాల్లోని బ్యాంకులు రుణాల మంజూరులో పారదర్శకత పాటించడం లేదనే ఆరోపణలున్నాయి.

కమీషన్లు మాట్లాడుకుని

రుణాల మంజూరులో మధ్యవర్తులు లబ్ధిదారులనుంచి కమీషన్లు మాట్లాడుకొని బ్యాంకర్లకు సిఫారసు చేస్తున్నారు. తద్వారా రుణాలను మంజూరు చేయిస్తున్నారు. మధ్యవర్తులు బ్యాంకర్లకు కొంత సొమ్మును ముట్టచెప్పడంతో విచ్చలవిడిగా రుణాలను ఇచ్చేశారు. ఉదాహరణకు ఓ రైతు బ్యాంకులో రూ.10వేలు రుణం తీసుకున్నాడనుకుంటే రూ.4వేల రూపాయల మేరకు డాక్యుమెంటేషన్, కమీషన్ రూపేణా ఖర్చు రూపంలో మధ్యవర్తులు తీసుకుంటున్నారు. కేవలం రూ. ఆరువేలే రైతులకు ఇస్తున్నారు. ఇంతటితో సంతృప్తి పడని దళారులు అక్రమంగా పట్టాదారు పాస్ పుస్తకాలను సృష్టిస్తున్నారు. పాస్‌పుస్తకాలలో విస్తీర్ణాన్ని ఇష్టానురాజ్యంగా మార్చేస్తున్నారు. పాస్‌పుస్తకాలలో పేరు ఒకరిదైతే, ఫొటో మరొకరిది అతికించి రుణాలు మంజూరు చేయించుకుంటున్నారు.

దమ్మపేట కీలకం

దమ్మపేట మండలానికి చెందిన కొందరు దళారులు పాస్‌పుస్తకాల తయారీ, రుణాలను ఇప్పించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. సత్తుపల్లి ఐఓబీ, సిండికేట్, ఎస్‌బీఐ ఏడీబీ, శాఖల్లో జరిగిన అవకతవకల్లో ఈ మండలం వారిదే కీలక పాత్ర. పోలీసులు అరెస్ట్ చేసిన నిందితుల్లో సింహభాగం వారే. ఇదే రకమైన అక్రమాలు జిల్లాలోని అశ్వారావుపేట, ములకలపల్లి, ఇల్లెందు, టేకులపల్లి మండలాల్లోనూ జరిగాయి. 2005-15 కాలంలో టేకులపల్లి, ఇల్లెందులో ఈ తరహా రుణ మాయ యథేచ్ఛగా సాగింది. దీనిపై మీడియాలో కథనాలు వచ్చాయి. అప్పటికప్పుడు హడావుడి చేసిన అధికారులు చర్యలు తీసుకోవడంలో మాత్రం నిర్లక్ష్యం వహించారు.



దమ్మపేట ఎస్‌బీఐలో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు(ఫైల్)

రూ.10 కోట్లకుపైగా...

అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, టేకులపల్లి, ఇల్లెందు మండలాల్లో రూ.10 కోట్లకు పైగా బ్యాంకుల్లో రుణాల మంజూరు జరిగినట్టు సమాచారం. ఇందులో సుమారుగా 30 నుంచి 40శాతం వరకు దళారీలు, బ్యాంకర్లు దండుకున్నారనే ఆరోపణలున్నాయి. ఏదైనా రుణం కోసం బ్యాంకుకు వెళ్తే సవాలక్ష ప్రశ్నలు అడిగే బ్యాంకర్లు మధ్యవర్తులు, దొంగ పాస్‌పుస్తకాల విషయంలో ఎందుకు ఉదాసీనంగా వ్యవహరించారు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

రెవెన్యూ సిబ్బంది పాత్రపై అనుమానాలు

ఈమొత్తం వ్యవహారం వెనుక ఆయా మండలాల్లో అప్పట్లో పనిచేసిన కొందరు రెవెన్యూ సిబ్బంది హస్తం నేరుగా ఉంది. దళారులు బ్యాంకర్లు, రెవెన్యూ సిబ్బందితో సంబంధాలు పెట్టుకొని రికార్డులను ఇష్టానురాజ్యంగా మార్చేసి భారీ అక్రమాలకు పాల్పడ్డారు. వీటి వెనుక దళారీలు,కొందరు బ్యాంకర్లు, రెవెన్యూ సిబ్బందికి భారీగానే నగదు ముట్టింది.

రుణమాఫీతో 'డబ్బుల్' దమాకా

అక్రమపద్ధతుల్లో భారీగా రుణాలను మంజూరు చేయించిన దళారీలు కమీషన్లు, వాటాల రూపేణా భారీగా దండుకున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీల ద్వారా మరోసారి లబ్ధిపొందారు. ఇప్పటి వరకూ మూడు విడతల్లో జరిగిన రుణమాఫీతో భారీగా వెనకేసుకున్నారు. రైతులకు రూ. వెయ్యో, రెండు వేలో ముట్టచెప్పారు.

రుణమాఫీ లేకుంటే..

ఇష్టానుసారంగా ఇచ్చిన రుణాలతో ఎన్‌పీఏ(నిరర్ధక ఆస్తులు) పెరిగాయి. ఈక్రమంలో ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించడంతో రికవరీ అయ్యాయి. లేనిపక్షంలో బ్యాంకులు నిండా మునిగేవేనని ఓ విశ్రాంత బ్యాంకు అధికారి ఆంధ్రజ్యోతితో పేర్కొన్నారు. ఒక రైతు రుణం కోసం దరఖాస్తు చేసుకొంటే అతడు తనఖా పెడుతున్న పాస్‌పుస్తకాలు, 1-బీ రికార్డులు సరైనవేనని ఫీల్డ్ ఆఫీసర్ చూసుకోవాలి. క్షేత్రస్థాయిలో పర్యటించాలి. కానీ అవేవీ జరగడం లేదని సదరు అధికారి చెప్పడం పరిస్థితి తీవ్రతను తేటతెల్లం చేస్తోంది. క్షేత్రస్థాయిలో భూమి లేకుండా రుణం ఎలా మంజూరు చేశారు? రుణమాఫీ లేకుంటే ఇచ్చిన రుణాన్ని ఎలా రికవరీ చేసేవారు? రుణాలు వసూలు కాకుండే బ్యాంకులు నిండామునగవా? ఈ ప్రశ్నలకు బ్యాంకర్ల వద్ద సమాధానాలు లేవు.

విచారణపై అనుమానాలు..

దొంగ పాస్‌పుస్తకాలను సృష్టించి రుణాలను పొందిన వాటిపై రెవెన్యూ సిబ్బంది స్పందించి విచారణను వేగంగా చేస్తున్నారు. ఇదే సమయంలో రెవెన్యూ సిబ్బంది ప్రమేయంతో కొన్ని అక్రమాలు జరిగాయి. ఇవి వెలుగులోకి రావాలంటే ప్రస్తుతం పాస్‌పుస్తకాలు, 1-బీ రికార్డులతో పాటు 1960కి ముందు రెవెన్యూ రికార్డులను నిశితంగా పరిశీలించాలి. ముఖ్యంగా అశ్వారావుపేట మండలంలో ఇలాంటి నిర్వాకాలే అధికశాతం జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయి. పాస్‌పుస్తకాల పరిశీలనను రెవెన్యూశాఖ అధికార బృందాలే పరిశీలిస్తుండటంతో అక్రమాలు వెలుగులోకి రావడం అనుమానమేననే ఆరోపణలు వినవస్తున్నాయి.

ఉపాధి పనులు ఇప్పుడా?

- వానాకాలంలో పనులకు అధికారుల ప్రణాళికలు
- గ్రామాల్లో ప్రచారం.. అన్నదాతల అందోళన
- సాగుకు కూలీల కొరత ఉంటుందని ఆవేదన

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: ప్రస్తుతం వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నాయి. కొన్ని మండలాలు మినహాయిస్తే మిగతా ప్రాంతాల్లో వర్షాలు ఒక మోస్తరుగా కురిశాయి. ఫలితంగా వరినాట్లు, పత్తిలో కలుపుతీత పనులు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో కూలీల అవసరం రైతులకు ఎక్కువగా ఉంటోంది. ఇదే దరిమిలా ఉపాధి పనులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం నిధులు మంజూరు చేయడంతో లక్ష్యాలను పూర్తి చేయాలని స్పష్టం చేసింది. దీంతో అధికారులు కూడా గ్రామాల బాట పట్టారు. ఉపాధి పనులు చేయిస్తామని ప్రచారం చేస్తున్నారు. వస్తున్న స్పందన అంతంతమాత్రం.

వ్యవసాయ సీజన్‌లో పనులా?

జూన్‌లో తొలకరి కురిసింది మొదలు రబీ కోతల వరకు వ్యవసాయ పనులు జోరుగా సాగుతుంటాయి. వివిధ పనులు చేసేందుకు రైతులకు కూలీల అవసరం భారీగా ఉంటుంది. వర్షపాతం సాధారణానికి మించి ఎక్కువగా నమోదయ్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పత్తి, వరి, మిరప భారీగా సాగవుతుంటాయి. గతేడాది మిరప మిగిల్చిన నష్టాలతో రైతులు ఈఏడు పత్తి ఎక్కువగా సాగు చేశారు. ప్రస్తుతం ఇవి పూత దశలో ఉన్నాయి. కలుపుతీత, పత్తి సేకరణ, వరికోతలప్పుడు కూలీలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఒకానొకదశలో జిల్లా రైతులు పొరుగున ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి కూలీలను తీసుకొస్తుంటారు. క్షేత్రస్థాయి పరిస్థితులు ఇలా ఉంటే జిల్లా అధికారులు ఉపాధి పనులు నిర్వహిస్తామని గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. కూలీల నుంచి స్పందన రాకపోవడంతో కింది స్థాయి సిబ్బందిని ఇబ్బందిపెడుతున్నారు.

సాగుకు అనుసంధానిస్తే..

ఉపాధి పనులు చేస్తే కూలీలకు ఎలాగూ వేతనం ఇస్తారు. అదే పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని రైతులు అంటున్నారు. పెట్టుబడి తగ్గి.. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు, లక్ష్యానికి సార్థకత ఉంటుందని చెబుతున్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో సాగుకు అక్కడి ప్రభుత్వాలు ఉపాధిని అనుసంధానించాయని ఉదహరిస్తున్నారు.

ఇదీ జిల్లాలో పరిస్థితి

జిల్లాలో 2.12లక్షల ఉపాధి కార్డుదారులున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు ఉపాధిహామీ పనుల కింద రూ. 55కోట్లు ఖర్చు చేశారు. 56అంశాలను ఇందులో చేర్చారు. ఫారంపాండ్స్, ఇంకుడుగుంతలు, స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్లను నిర్మించారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 1,33,700 మంది కూలీలకు పని కల్పించారు. ఇంకా పనులు కల్పించాలని చూస్తున్నారు. ఇంతవరకూ బాగానే ఉన్నా కూలీలకు వేతనాలు చెల్లింపును మరచిపోయారు. కొన్ని చోట్ల చెల్లించినా అరకొరగానే ఇస్తున్నారు. ఉదాహరణకు అశ్వాపురం మండలంలో కూలీలు వేసవిలో నిర్వహించిన ఉపాధి పనుల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరా వేతనాల చెల్లింపునకు వచ్చేసరికి అధికారులు రిక్తహస్తం చూపారు. ఇదేంటని కూలీలు ప్రశ్నిస్తే బ్యాంకుల్లో డబ్బులు ఇవ్వడం లేదని పొంతనలేని సమాధానం చెప్పారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఆందోళనకు దిగడంతో అధికారులు దిగివచ్చి నగదు ఇచ్చారు. కూలీలు ఆందోళన చేస్తే గాని అధికారులకు జ్ఞానోదయం కలగలేదు.

మహబూబ్‌నగర్‌తో పోలిస్తే ఎలా?

ఇటీవల మంత్రి జూపల్లి కృష్ణారావు కొత్తగూడెంలో పర్యటించారు. ఉపాధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనుల్లో పురోగతి లేకపోవడంతో మందలించారు. మహబూబ్‌నగర్‌లో జరుగుతున్న పనులతో పోల్చే ప్రయత్నం చేశారు. కానీ అక్కడికి ఇక్కడికి పరిస్థితి తేడా ఉంటుందని జిల్లా అధికారులు చెబుతున్నారు. మహబూబ్‌నగర్ పూర్తి కరవు ప్రాంతం. అక్కడి ప్రజలు ఉపాధి కోసం ముంబయి, పూణె వంటి ప్రాంతాలకు వలస వెళ్తారు. వాటి నిరోధానికి ప్రభుత్వం అక్కడు ఉపాధి పనులు విస్తృతంగా నిర్వహిస్తోంది. దండిగా నిధులు ఖర్చు చేస్తోంది. కానీ భద్రాద్రి కొత్తగూడెంలో పరిస్థితి ఇందుకు భిన్నం. ఇక్కడ భూగర్భజలాలు, నదులు, వాగులు పొంగిపొర్లుతుంటాయి. ఫలితంగా వ్యవసాయ పనులు కూడా జోరుగా సాగుతుంటాయి. కానీ ఇటీవల మంత్రి జూపల్లి ఉపాధి పనుల నిర్వహణలో మహబూబ్‌నగర్‌తో జిల్లాను పోల్చి చూడటాన్ని ఆ శాఖ ఉద్యోగులు తప్పుపడుతున్నారు.



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

హలో..సింగరేణి

సీఎండీ ఆఫీస్, హైదరాబాద్ 040-23393746
సీఎండీ ఆఫీస్, కొత్తగూడెం 08744-245601
డైరెక్టర్ ఫైనాన్స్ & పీఏడబ్ల్యూ 08744-243021
డైరెక్టర్ ఆపరేషన్స్ 08744-242328
డైరెక్టర్ పీఏడబ్ల్యూ ఆఫీస్ 08744-245606
డైరెక్టర్ ఈ అండ్ ఎం 08744-245005
డైరెక్టర్ పీపీ 08744-242602
జీఎం పర్సనల్ ఐఆర్ 08744-245967



ఓబీ కాంట్రాక్టర్‌తో చర్చలు జరుపుతున్న కార్మిక సంఘాలు, అఖిలపక్షం నాయకులు

ఓబీ కాంట్రాక్టర్‌తో చర్చలు సఫలం

టేకులపల్లి: కేవోసీలో ఓబీ పనులు నిర్వహిస్తున్న జీఆర్ఎన్ యాజమాన్యంతో కార్మిక సంఘాలు, అఖిలపక్షం నాయకులు శుక్రవారం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. టేకులపల్లి సీఐ దోమల రమేష్ సమక్షంలో జరిగిన ఈ చర్చల్లో స్థానికులకు కాంట్రాక్టు కార్మికులుగా అవకాశాలు కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించింది. ఓబీ పనుల్లోకి గతంలో పనిచేసిన కాంట్రాక్టు కార్మికులను తీసుకోవాలని కోరుతూ గత కొంతకాలంగా కార్మిక సంఘాలు, అఖిలపక్షం నాయకులు డిమాండు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ చర్చల్లో 50మంది హెల్పర్స్, 30మందికి డ్రైవర్ ఉద్యోగాలు కల్పించేందుకు అంగీకరించారు. 30 ఉద్యోగాలు భూనిర్వాసితులకు కేటాయించి, గతంలో వివిధ కంపెనీల వద్ద పనులు నిర్వహించిన వారిని లాటరీ పద్ధతిన తీసుకొనేందుకు నిర్ణయించారు. ఎనిమిదోతేదీన కేవోసీలోని ఈఆర్ఎన్ కార్యాలయంలో లాటరీ తీసేందుకు నిర్ణయించారు. ఈ చర్చల్లో జీఆర్ఎన్ కంపెనీ ప్రతినిధి శ్రీనివాస నాయుడు, టేకులపల్లి జడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్‌రావు, కోయగూడెం సర్పంచ్ పూనెం సురేందర్, నాయకులుదళ్‌సింగ్ నాయక్, రాంచందర్, రేపాకుల శ్రీనివాస్. డి.ప్రసాద్, ఊక్లా, శివ నాయక్, సంజీవరావు పాల్గొన్నారు.

జేఎంఈలను రెగ్యులర్ చేయాలి

● బీఎంఎస్ కేంద్రకమిటీ నేత రవీందర్‌రావు

మణుగూరు: సింగరేణి వ్యాప్తంగా ట్రైనీలుగా చేరి శిక్షణ పూర్తిచేసుకున్న సుమారు 600 మంది జేఎంఈలను వెంటనే పర్మినెంట్ చేయాలని బీఎంఎస్ కేంధ్ర కమిటీ ఉపాధ్యక్షుడు వీరమనేని రవీందర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శిక్షణ పూర్తి చేసుకుని పరీక్షలు వాసి ఆర్హత సాధించి నెలలు గడుస్తున్న వారిని పర్మినెంట్ చేయకుండా యాజమాన్యం వెట్టిచాకిరి చేయిస్తోందని ఆరోపించారు. గతంలో రెండేళ్ల అనుభవంతో రాంక్ ఓర్‌మెన్‌గా ఉద్యోగోన్నతి కల్పించేవారని, ఇప్పుడు దాన్ని ఐదేళ్లకు పెంచి ఉద్యోగోన్నతి ఇస్తున్నారన్నారు. దీనిపై అన్ని కార్మిక సంఘాలను ఏకం చేస్తామన్నారు. గతంలో లాగానే ఉద్యోగోన్నతులు ఇవ్వాలని పోరాడతామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాపర్తి వెంకటాచారి

ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని

జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలి

● విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ కాపర్తి

పాల్వంచ టౌన్: తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ సర్ జయంతి వేడుకలను ఆరోతేదీన జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని విశ్వబ్రహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ కాపర్తి వెంకటాచారి పిలుపునిచ్చారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర సంఘ ఆదేశానుసారం మండల, పట్టణ, గ్రామ ప్రాంతాల్లో సైతం జయంతి వేడుకలను నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కో కన్వీనర్ నామోజు గోవిందాచారి, నాయకులు జుజ్జూరి ప్రభాకరాచారి, మోత్కూరి రవి, యలగందుల రామాచారి, కొత్తగూడెం సంఘ అధ్యక్షుడు జితేంద్రాచారి, కాసర్ల రామాచారి, డి.వీరాచారి, కె.పద్మ, సీహెచ్. శ్రీనివాసాచారి, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను పరిరక్షించాలి

● ఏరియా జీఎంలను ఆదేశించిన సీఎండీ శ్రీధర్
● మూడోవిడతలో 50లక్షల మొక్కలు నాటిన సింగరేణి
● కోల్‌బెల్ట్‌లో ఉత్సాహంగా సాగుతున్న హరితహారం

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం మూడో విడతలో భాగంగా సింగరేణి సంస్థ కోల్ బెల్ట్ వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో శుక్రవారం నాటికి 50 లక్షల మైలు రాయిని దాటామని సంస్థ సీఎండీ శ్రీధర్ వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా జూలై 12న ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన హరితహారంలో భాగంగా సింగరేణి ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటాలనే లక్ష్యంతో ప్రణాళికా బద్ధంగా ముందుకెళుతోందన్నారు. ఈ మేరకు విడుదల చేసిన ఓ ప్రకటనలో సింగరేణి వ్యాప్తంగా ప్రాంతాలవారీగా నాటిన మొక్కల వివరాలను తెలియజేశారు. సింగరేణి ఆధ్వర్యంలో నాటుతున్న మొక్కల పరిరక్షణకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాల్సిందిగా అన్ని ఏరియాల జీఎంలను ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రాష్ట్రంలో 20శాతంగా ఉన్న అడవులను 33శాతంగా పెంచడానికి హరితహారాన్ని సంకల్పించి ఈ ఐదేళ్లలో సుమారు 230కోట్ల మొక్కలను నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేశారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా సింగరేణిలో రెండేళ్లుగా ఒక కోటి 50లక్షల మొక్కలు నాటినట్టు తెలిపారు. ఈ ఏడాది కోటి మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కోల్‌బెల్ట్ వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సింగరేణియులతో పాటు స్థానిక ప్రజలు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.



సింగరేణి సీఎండీ శ్రీధర్

సింగరేణి ప్రాంతాలవారీగా నాటిన మొక్కల వివరాలు

సత్తుపల్లిలో	1,98,250	రామగుండం-3లో	1.85,000
కొత్తగూడెం కార్పొరేట్‌లో	1,53,327	భూపాలపల్లిలో	4.87,000
కొత్తగూడెం ఏరియాలో	2,97,454	శ్రీరాంపూర్‌లో	2.46,000
ఇల్లెందులో	2,70,250	మందమర్రిలో	2.19,000
మణుగూరులో	2.59,000	బెల్లంపల్లి/గోలేటిలో	3,69,500
రామగుండం-1లో	2.11,000	పంపిణీ చేసినవి	19,40,000
రామగుండం-2లో	2.49,000	**మొత్తం**	**50,79,214**

వారసత్వాన్ని తేల్చాల్సిందే!

● ఆ మూడు సంఘాలే కొంప ముంచుతున్నాయి ● విధానాలు మారకపోతే గుణపాఠం తప్పదు
● బోర్డు మెడికల్‌ను వేగవంతం చేయాలి: హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్



మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

రుద్రంపూర్: జాతీయ సంఘాలనీ, జేబీసీసీఐ సంఘాలని చెప్పుకుంటూ ఏఐటీయూసీ, సీఐటీయూ, బీఎంఎస్ కార్మిక సంఘాలు సింగరేణి కార్మికులకు తీరని ద్రోహం చేస్తున్నాయని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆరోపించారు. జేబీసీసీఐ సమావేశాల్లో సింగరేణి కార్మికుల పక్షాన వారు ప్రవర్తిస్తున్న విధానం యావత్ కార్మికవర్గాన్ని కలవరపెడుతోందన్నారు. ఇప్పటికైనా తమ విధానాలను మార్చుకోకపోతే కార్మికులు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. శుక్రవారం కొత్తగూడెంలోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు పెరగాల్సిన వేతనాలు, పెన్షన్ పెంపుదల, బోనస్ చెల్లింపులు మొదలైన అంశాల్లో ఏఐటీయూసీ చేస్తున్న అవగాహన లేని వాదనలకు బీఎంఎస్, సీఐటీయూ తాళం వేయడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిని హెచ్ఎంఎస్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. వారసత్వ ఉద్యోగాల విషయంలో సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఏం జరుగుతుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సింగరేణి కార్మికుల ముందు గొప్పలు చెప్పుకుంటున్న ఆ మూడు సంఘాల చేతకాని తనం వల్లనే సింగరేణి యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆరు నెలలుగా నిలిపివేసిన బోర్డు మెడికల్ వల్ల 275 మంది కార్మికులు దిక్కుతోచని పరిస్థితి ఉందన్నారు. ఈ విషయమై తక్షణం పునరుద్ధరించాలని, లేదం టే సింగరేణి హెడ్డాఫీస్ ఎదుట ఆందోళన చేస్తామన్నారు. ఈసమావేశంలో నాయకులు ఏవీ. రామారావు, బీవీ. రమణారావు, జీ. రవి, రాంశంకర్ కోరి, గంగాధర్, నాగరాజు, నర్సయ్య, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మణుగూరు: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి పట్టణంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బొగ్గు ముఠా కార్మికుడు ఈర్ల రామకోటిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం పరామర్శించారు. రాజుపేట ప్రాంతానికి చెందిన రామకోటి సీఎస్పీ కాంటా వద్ద ముఠా కార్మికునిగా పనిచేస్తున్నాడు. రాజుపేట నుంచి మణుగూరుకు ఆటోలో వస్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రామకోటికి తీవ్రగాయాలయ్యాయి. రామకోటి ఆరోగ్య పరిస్థితిని వైద్యం చేస్తున్న డాక్టర్‌ను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆయనతో వెంట నాయకులు ముత్యం బాబు, వలసాల వెంకటరామారావు, కుర్ని నాగేశ్వరావు, గాండ్ల సురేష్, మేడా నాగేశ్వరరావు, పెద్ది నాగకృష్ణ, కుంజా నాగేశ్వరరావు, తిరుమలేష్, రాంబాబు తదితరులున్నారు.

'కార్మికులను ఆందోళనకు గురిచేయొద్దు'

రుద్రంపూర్: కూలీలైన్ క్వార్టర్స్‌లో సింగరేణి కార్మికు లను ఆందోళనకు గురిచేయవద్దని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు చింతల సూర్యనారాయణ, జనరల్ సెక్రటరీ పి. మాధవ నాయక్ యాజమాన్యాన్ని కోరారు. స్థానిక బీఎంఎస్ భవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కొత్తగూడెం కూలీలైన్ క్వార్టర్స్‌లో ఉంటున్న కార్మికులు సొంత ఖర్చులతోక్వార్టర్లను నివాసయోగ్యంగా మార్చుకుని నివసిస్తున్నారన్నారు. ఆ క్వార్టర్ల నుంచి వారిని ఖాళీ చేయించాలని వారికి బాబుక్యాంపు, బర్మాక్యాంపు ఏరియాల్లో శిథిలావస్థలో ఉన్న క్వార్టర్లను కేటాయించి బలవంతంగా ఖాళీ చేయాలని కార్మికులను ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. నివాస యోగ్యంగా లేని క్వార్టర్స్‌లోకి వెళ్లమనడం లేకపోతే కరెంట్, నీళ్ల నిలిపివేస్తామని భయభ్రాంతులకు గురిచేయడం మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందన్నారు. ఈ విషయంపై కొంతమంది కార్మికులు హై కోర్టులో రిట్ పిటీషన్ వేశారన్నారు. హై కోర్టు పరిధిలో ఉన్నందున సింగరేణి యాజమాన్యం ప్రభుత్వ ఒత్తిడికి లోనుకాకుండా కార్మికుల పక్షాన నిలబడి హైకోర్టు నిర్ణయం వచ్చేంత వరకు కార్మికులను ఖాళీ చేయమని ఒత్తిడి చేయకూడదని, కార్మికులు ఐక్యంగా పోరాటానికి సిద్ధపడాలని కోరారు. ఈ సమావేశంలో బీఎంఎస్ నాయకులు లట్టి జగన్మోహన్, ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, కార్పొరేట్ ఉపాధ్యక్షుడు డి. బాబురావు, కార్యదర్శి సయ్యద్ యాకుబుద్దీన్, కార్యదర్శి కే. ఓదయ్య, బి. కోటి, ఇ. చంద్రశేఖర్, వై. మోహన్‌రావు, బండాకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాలయ్య

నన్ను బహిష్కరించే హక్కు ఆయనకు లేదు

● ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకుడు డాలయ్య

రుద్రంపూర్: సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్‌లో (ఐఎన్‌టీయూసీ)లో 40 ఏళ్లుగా పని చేస్తున్న తనను యూనియన్ నుంచి బహిష్కరించే హక్కు పిచ్చేశ్వరరావుకు లేదని ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకుడు డాలయ్య అన్నారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్లో ఉన్న ఐఎన్‌టీయూసి భవనం తమదేనని స్పష్టం చేశారు. శుక్రవారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ఐఎన్‌టీ యూసీకి సుదీర్ఘకాలం నాయకత్వం వహిం చిన మాజీ ఎమ్మెల్సీ బి. వెంకట్రావ్ టీబీజీకేఎస్‌లోకి వెళ్లిన తర్వాత తమ యూనియన్‌లో కొంత వివాదం ఏర్పడింది వాస్తవమేనన్నారు. తాజాగా తిరిగి యూనియన్ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి సమక్షంలో ఐఎన్ టీయూసీలో చేరినట్లు వెల్లడించారు. ఐఎన్‌టీయూసీ జెండా పట్టుకుని యూనియన్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నది పిచ్చేశ్వరరావేనని, ఆయన వెంకట్రావ్‌కు ఓ ఏజెంట్‌గా వ్యవహరిస్తు న్నారని ఆరోపించారు. మణుగూరు ఏరియాకు చెందిన మరో సీనియర్ ఐఎన్‌టీ యూసీ నాయకుడు త్యాగరాజన్ మాట్లాడు తూ పిచ్చేశ్వరరావు యూనియన్‌ను అడ్డు పెట్టుకుని కార్మికులను అక్రమంగా బదిలీలు చేయించి లక్షలాది రూపాయలు సంపాదించాడన్న విషయమై ఏసీబీ విచారణ కూడా జరుగుతుందని ఆరోపించారు. అసలు ఐఎన్‌టీయుసీతో పిచ్చేశ్వరరావుకు ఎలాంటి సంబంధంలేదని తేల్చిచెప్పారు. సమావేశంలో ఎన్ఎస్ఆర్. మూర్తి, ఎంఎ.రజాక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి అధికారుల సమాచారం			
సీఐ	9440767199	ఎంపీడీవో	9440906928
ఎస్ఐ	8096500465	ఏవో	7288894255
తహసీల్దార్	9666837323	పీహెచ్‌సీ	9440906928

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం

● ఆలయాల్లో ప్రత్యేక పూజలు ● వరలక్ష్మీ వ్రతంతో భక్తి పారవశ్యం

అశ్వారావుపేట, రూరల్, టౌన్/దమ్మపేట: సౌభాగ్యం కలకాలం వర్ధిల్లాలని, కుటుం బం ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని కోరుతూ మహిళలు శ్రావణమాసంలో నిర్వహించే వరలక్ష్మీ వ్రత వేడుకలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించుకున్నా రు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇళ్ల లో పండుగ వాతావరణం నెలకొంది. అశ్వారావుపేటతో పాటు మండలంలోని ఊట్లపల్లి, వినాయకపురం, ఆసుపాక, తిరుమలకుంట, నారాయణపురం, మామిళ్లవారిగూడెం, రామన్నగూడెం, అనంతారం, గుమ్మడివల్లి, మల్లాయిగూడెం, అచ్యుతాపురం, నారంవారిగూడెం, నందిపాడు, వాగొడ్డుగూడెం, జమ్మిగూడెం, మద్దికొండ, దురదపాడు, మొద్దులమడ, జగన్నాథపురం, కావడిగుండ్ల గ్రామాల్లోనూ వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన లక్ష్మీదేవి రూపులు ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం కలకాలం జీవించాలని కో రుతూ కుటుంబ పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. వ్రతం చేసుకున్న మహిళలు ఇతరకుల వాయినాలు ఇచ్చారు. ఉదయం ఇంట్లో వరలక్ష్మీ వ్రతం చేసుకున్న మహిళలు సాయం త్రం అమ్మవారి ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. అశ్వారావుపేటలోని మహాలక్ష్మీ ఆలయం, కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం, జంగారెడ్డిగూడెంరోడ్‌లో గల అమ్మవారి ఆలయాలతో పాటు వినాయకపురంలోని చిలకలగండి ముత్యాలమ్మ, తిరుమలకుంట సమీపంలోని పోతురాజుస్వామి ఆలయం, నారాయణపురంలోని కట్టమైసమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దమ్మపేట: శ్రావణ శుక్రవారం పర్వదినాన వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. దమ్మపేటలోని గ్రాయత్రి సంజీవనీ ఆశ్రమం, గణేష్‌పాడు క్రాస్ రోడ్డు వద్ద వేంచేసియున్న విజయదుర్గ అమ్మవార్లు వరలక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గాయత్రి మందిరం, విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమ నిర్వహణకు గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు మూర్తీజీ, విజయదుర్గ ఆలయ నిర్మాణకర్తలు గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతులు ప్రత్యేక ఏర్పాట్లుచేశారు.

చంద్రుగొండ: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని పలు గ్రామాల్లో మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకు న్నారు. ఇళ్లల్లో సామూహికంగా మహిళలు వ్రతాలు చేసుకుని ముత్తయిదులకు వాయినాలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

కన్యరాపరమేశ్వరి ఆలయంలో..

అశ్వారావుపేట రూరల్: అశ్వారావుపేటలోని కన్యకాపరమేశ్వరి ఆలయం శుక్రవారం సాయంత్రం భక్తులతో కిటకిటలాడింది. సాయంత్రం ఆరుగంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు వందలాదిగా మహిళలు తరలివచ్చారు. ఆలయంలో సాయంత్రం ఆరున్నర నుంచి దాదాపు వంద మంది మహిళలు లలితా సహస్రనామాన్ని పఠించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కోరుకొండ రాంమోహనరావు, ఇతర బాధ్యులు, అర్చకులు పాల్గొన్నారు.



అశ్వారావుపేట కన్యకాపరమేశ్వరి ఆలయంలో భక్తుల సందడి



వ్రతం నిర్వహిస్తున్న మహిళలు



వ్రతానంతరం వాయినాలు ఇస్తున్న దృశ్యం

నులి పురుగుల నివారణతో రోగాలకు అడ్డుకట్ట

● జిల్లా అదనపు వైద్యాధికారి సింగరాజు

ములకలపల్లి: రెండు సంవత్సరాల వయస్సు నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారందరికీ నులి పురుగుల నివారణమందులతో సకల రోగాల నుంచి రక్షణ పొందవచ్చని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ సింగరాజు అన్నారు. శుక్రవారం మంగపేట గిరిజన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆశాడేను పురస్కరించుకుని ఆశాకార్యకర్తలతో మాట్లాడారు. చిన్న పిల్లలు రక్తహీనతకు గురికాకుండా నులి పురుగుమాత్రలు వేయించాలని, ఈనెల 10న అన్ని పాఠశాలల్లో, అన్ని గ్రామాల్లో నులిపురుగుమాత్రలు వేసే కార్యక్రమాన్ని ద్విగ్విజయంగా పూర్తిచేయాలన్నారు.

యుక్తవయస్సు స్త్రీలు, గర్భిణీలు, బాలింతలు కూడ రక్తహీనతకు గురికాకుండా ఉండేందుకు ఆహారంలో ప్రతిరోజు ఆకుకూరలు ఉం డేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు జరిగేలా చూడాలని, వారికే కేసీఆర్ కిట్లు అందజేస్తామని, గ్రామాల్లో ఆశా కార్యకర్తలు దీనిపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈనెల17న జరిగే మీజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో పిల్లలందరికీ వేసి జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్వాతిశ్రీ, హెచ్ఈవో ఎస్.వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడీఎంహెచ్‌వో సింగనాగరాజు

'ప్రజల దాహార్తి తీర్చేందుకు బోరుపంపులు'

చంద్రుగొండ: చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో చేపట్టిన జాతీయ రహదారి విస్తరణ పనుల్లో తొలగించిన బోర్ల స్థానంలో నూతనంగా చేతి పంపులు నిర్మిస్తున్నట్టు జడ్పీటీసీ కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ సమీపంలో నిర్మిస్తున్న చేతిపంపుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రుగొండ పంచాయతీలో జాతీయ రహదారి పక్కన ఐదు చేతిపంపులు నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రుక్మిణి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు కే.వెంకటరెడ్డి, షమీ, నర్సింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బోరు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

14 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

అన్నపురెడ్డిపల్లి: ఇల్లందు నుంచి చింతలపుడికి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 14 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శుక్రవారం తెల్లవారుజామున పెంట్లం గ్రామసమీపంలో ఎస్ఐ నరేష్ అధ్వర్యంలో పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. ఇల్లందు మండలంలోని లచ్చనగూడెం గ్రామానికి చెందిన భత్తుల రాజు ఆంధ్రప్రదేశ్‌లోని చింతలపుడికి ఈ బియ్యాన్ని తరలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వివరించారు.

'గోళ్లను పెంచుకుంటే అనారోగ్యం'

అశ్వారావుపేట రూరల్: విద్యార్థులు చేతివేళ్ల గోళ్లను ఎక్కువగా పెంచుకోవటం ద్వారా వాటిలో మట్టి, ఇతర క్రిములు చేరి అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని హెల్త్‌అసిస్టెంట్ ప్రసాద్ సూచించారు. అశ్వారావుపేట గిరిజన బాలుర వసతిగృహంలో శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల ఆరోగ్యంపై అవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థుల చేతివేళ్లకు ఉన్న గోళ్లను తీయించారు. ఈసందర్భంగా ఆయన మాటా ట్లడుతూ చేతుల పరిశుభ్రత ప్రధానమని తెలిపారు. భోజనానికి ముందు, తరువాత తప్పనిసరిగా చేతులను కడుక్కోవాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డెన్ మనోజ్‌కుమార్ ఉన్నారు.

కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణ



చెన్నం రామకృష్ణ

చంద్రుగొండ: కురుమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా సీతాయిగూడెం గ్రామానికి చెందిన చెన్నం రామకృష్ణను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.మల్లేష్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నూతనంగా ఎంపికైన రామకృష్ణ విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో సంఘం బలోపేతానికి కృషిచేస్తానన్నారు.

'పౌష్టికాహారంతోనే ఆరోగ్యం'

అన్నపురెడ్డిపల్లి: గర్భిణులు బాలింత మహిళలు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా వుంటారని సీడీపీఓ నిర్మలజ్యోతి తెలిపారు. శుక్రవారం యర్రగుంట గ్రామంలో తల్లిపాల వారోత్సవాలలో బాగంగా ఇంటింటికి తిరిగి తల్లిపాలపై అవగాహన కల్పించారు. పుట్టిన శిశువుకి తప్పకుండా ముర్రుపాలు పట్టించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆమె వెంట ఐసీడీసీ సూపర్‌వైజర్ గంగాజలం, అంగన్‌వాడి టీచర్ శ్రీదేవి సిబ్బంది పాల్గొన్నారు.

నర్సరీని సందర్శించిన ఎమ్మెల్యే కోరం

అశ్వారావుపేట టౌన్: ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పట్టణంలోని ఓ ప్రైవేటు నర్సరీని సందర్శించారు. జంగారెడ్డిగూడెంలోని ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతూ మార్గమధ్యలో వ్యవసాయ కళాశాలవద్ద వున్న ఓ ప్రైవేటు నర్సరీని సందర్శించి పలు రకాల పూలమొక్కలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట ప్రాంతం కోనసీమవలే హార్టికల్చర్ హబ్‌గా ఏర్పడిందని వ్యాఖ్యానించారు. మంచి పంటలకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉందని అన్నారు.



నర్సరీని సందర్శిస్తున్న ఎమ్మెల్యే

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

దమ్మపేట/ ములకలపల్లి: కమ్యునిష్టు పార్టీలపై ముఖ్యమంత్రి కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ దమ్మపేట రాజీవ్ గాంధి సెంటర్లో కేసీఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో దహనం చేశారు. కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి దొడ్డా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కమ్యునిష్టులతో పెట్టుకున్న ఏనేత మనుగడ సాగించిన దాఖలా చరిత్రలో లేవన్నారు. ములకలపల్లిలో జరిగిన నిరసన కార్యక్రమంలో సీపీఎం నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. పార్టీ మండల కార్యదర్శి తానం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ



ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అశ్వారావుపేట టౌన్: అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధమైన జాగ్రత్తలు పాటించాలనే దానిపై అగ్నిమాపక సిబ్బంది వ్యవసాయ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫైర్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న చిన్న తప్పిదాల వల్ల భారీ అగ్ని ప్రమాదాలు జరుగుతాయన్నారు. ప్రాణ, ఆస్థినష్టాలు భారీగా జరుగకుండా ఉండేందుకు చిన్నచిన్న చిట్కాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్‌డీన్ యాకాద్రి, ప్రొ. శ్రీనివాసరెడ్డి, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి


7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు
11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు
14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు
15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు
16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు
17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు
18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు
19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు
20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు
కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14
22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?




ఎ) 8 బి) 9 సి) 10 డి) 11

23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి
23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH


26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు
27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D
28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA
29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C
30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C
31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు
32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey
33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు
34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు
35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N
36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి
37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1
42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ	7) ఎ	13) ఎ	19) ఎ	27) సి	35) బి
2) సి	8) సి	14) బి	20) సి	28) ఎ	36) సి
3) బి	9) ఎ	15) సి	21) బి	29) సి	37) బి
4) సి	10) బి	16) బి	22) బి	30) ఎ	38) డి
5) ఎ	11) ఎ	17) ఎ	23) డి	31) బి	39) సి
6) సి	12) బి	18) సి	24) సి	32) బి	40) ఎ
			25) బి	33) సి	41) బి
			26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ


1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) అబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రధనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.
1. ఉల్లి ఎ. కొమ్ము
2. బంగాళదుంప బి. లశునం
3. అల్లం సి. దుంపకాండం
డి. కందం
ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?
మొక్క - క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి - 16
2. వరి - 24
3. యాపిల్ - 34
ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
		25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జెక్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవారు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

రామయ్యకు అష్టోత్తర
శత కలశాభిషేకం

భక్తి ప్రపత్తులతో పవిత్రారోపణం


పవిత్రాలను స్వామివారికి అలంకరిస్తున్న దృశ్యం

భద్రాచలం: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం భద్రాద్రి రామయ్యకు అష్టోత్తర శత కలశాభిషేకాన్ని నిర్వహించారు. ముందుగా స్వామివారికి వేద విన్నపాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు అష్టోత్తర శతకలశాభిషేకాన్ని అర్చకస్వాములు నిర్వహించారు. హవనం అనంతరం పవిత్రాలను ప్రధాన ఆలయంనుంచి తీసుకొచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించి ముందుగా మూల వరులకు ధరింపజేసి ఆలయ ప్రాంగణంలో ఉన్న లక్ష్మీతాయారు అమ్మవారు, ఆంజనేయ స్వామి, భక్తరామదాసు, గోదాదేవి ఆలయాలకు, ఉత్సవమూర్తులకు వేసిన తరువాత చివరగా ఆలయానికి, ధ్వజస్తంభానికి, బలిపీఠానికి పవిత్రాలను ధరింపజేశారు. అలాగే అర్చకులు సైతం పవిత్రాలను ధరించారు. ప్రతి ఏటా ఆలయంలో సకల దోష నివారణార్థం పవిత్రోత్సవాలను నిర్వహించడం సంప్రదాయం. అందులో భాగంగా బుధవారం పవిత్రోత్సవాలకు అంకురారోపణం గావించారు. శని, ఆదివారాల్లో నిత్యహోమాలు నిర్వహించి వేదపారాయణం చేయనుండగా 7న చంద్రగ్రహణం అవడంతో ఉదయమే పూర్ణాహుతి, పవిత్రాల ఉద్వాసన, మహాకుంభ ప్రోక్షణ గావించనున్నారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఈవో కె.ప్రభాకర శ్రీనివాస్, ప్రధాన అర్చకుడు పొడిచేటి సీతారామానుజాచార్యులు, ఉప ప్రధాన అర్చకుడు అమరవాది విజయగోపాలకృష్ణమాచార్యులు, ముఖ్య అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు, అమరవాది శ్రీనివాస రామానుజం, అమరవాది మధుసూదనా చార్యులు, అర్చకులు కందాళ్ల శ్రవణకుమారాచార్యులు, కిరణ్‌కుమారాచార్యులు పాల్గొన్నారు.


ఆలయ శిఖరానికి పవిత్రాలు అలంకరిస్తున్న దృశ్యం

జమలాపురం వెంకన్నకు ప్రత్యేక పూజలు


పవిత్రాలను తీసుకొస్తున్న ఆలయ ఈవో, అర్చకులు

ఎర్రుపాలెం: ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా మూడోరోజు స్వామివారికి ప్రత్యేక అర్చనలను జరిపి పవిత్రాలకు పూజలు నిర్వహించారు. అనంతరం పవిత్రాలను భక్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాసశర్మ మాట్లాడుతూ ఈ పవిత్రాలను మెడలో గాని, గృహంలోని పూజగదిలోగాని ఉంచడం వల్ల ఆయురారోగ్యాలతో ఉంటారని, ఎటువంటి దుష్టశక్తులు దరిచేరవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమణముర్తి దంపతులు చైర్మన్ ఉప్పల శివరాంప్రసాద్ పాలకవర్గ సభ్యుడు నాగిరెడ్డి వెంకయ్య దంపతులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



చెట్టు కాదు.. వేరే...

ఈ చిత్రంలో ఉన్నది నరికి పడేసిన చెట్టు అనుకుంటున్నారా.. చెట్టు లావులో ఉన్న ఇది వేరు. ఇది చర్ల మండలం కంది పాడు గ్రామానికి వెళ్లే రహదారిలో ఈ పచ్చారి చెట్టు ఉంది. సుమారు 80ఏళ్లున్న ఈ చెట్టుకు ఐదు వేర్లు ఉన్నాయి. ఈ వేర్లు అన్నీ బయటకు వచ్చి చాలా పొడవుగా ఉన్నాయి. పైకి తేలిన వేర్లతో చూపరులను కట్టి పడేస్తున్న చెట్టును 'ఆంధ్రజ్యోతి' కెమెరాలో బందించింది.

-చర్ల


సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్న మహిళలు


కుంకుమార్చన చేస్తున్న మహిళ

లక్ష్మీతాయారు అమ్మవారికి విశేష స్నపనం

- రామాలయంలో సామూహిక కుంకుమార్చన
- గతేడాది కంటే పెరిగిన భక్తులు
- కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం
- జిల్లాలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీవ్రతాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా లక్ష్మీతాయారు అమ్మవారికి అర్చకులు విశేష స్నపనాన్ని నిర్వహించారు. సాయంత్రం సీతారామచంద్రస్వామి కల్యాణమూర్తులను, మేళతాళాలు, వేద మంత్రోచ్చారణల మధ్య నిత్యకల్యాణ మండప వేదిక వద్దకు తీసుకొచ్చారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం గావించి రామఅష్టోత్తరం, లక్ష్మీ సహస్రనామార్చనలతో పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమ పూజ, దూపదీప నైవేద్యాలు, ప్రత్యేక నివేదనలు మంగళహారతి గావించారు. చివరగా వేద ఆశీర్వచనం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళ భక్తులకు ఉచితంగా పూజా సామగ్రిని దేవస్థానం అధికారులు అందజేశారు. అలాగే స్వామి వారి ప్రసాదం, అమ్మవారి రూపు, ఇతరత్రా పూజా సామగ్రి అందజే శారు. ఈ సందర్భంగా భక్తు లకు ప్రసాద వినియోగం గావించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.ప్రభాకర శ్రీనివాస్, ఏఈవో శ్రావణ్ కుమార్, ప్రధాన అర్చకుడు పొడిచేటి జగన్నాధాచార్యులు, ముఖ్య అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు, అమరవాది శ్రీనివాస రామానుజం పాల్గొన్నారు.

కొత్తగూడెంలో...

కొత్తగూడెం సాంస్కృతికం: శ్రావణ మాసం రెండో శుక్రవారాన్ని పురస్కరించు కుని కొత్తగూడెంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. తెల్లవారుజామున ఆలయాలకు చేరుకుని వివిధ రూపాల్లో ఉన్న లక్ష్మీదేవిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమ అభిషేకాలు, అర్చనలు నిర్వహించి వరలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు జరిపారు. కొత్తగూడెంలోని గణేష్ టెంపుల్, ప్రధానాసుపత్రి సమీపంలోని శ్రీ దుర్గా చంద్రమౌలేశ్వర స్వామి, రైటర్‌బస్తీలోని త్రిమాత శక్తి పంచాయతనక్షత్రం, రుద్రంపూర్, రామవరం తదితర ప్రాంతాల్లోని అమ్మవారి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వరలక్ష్మీ వ్రత విశిష్టతను ఆలయ పురోహితులు భక్తులకు వివరించారు. అమ్మవారికి ఇష్టమైన ప్రీతకరమైన నైవేద్యాలను సమర్పించి తమను దీర్ఘ సుమంగళిగా దీవించమని వేడుకున్నారు.


వరలక్ష్మీ వ్రత పూజ చేస్తున్న అర్చకులు



పాల్వంచలో మహిళల పూజలు


భద్రాద్రిలో...


కొత్తగూడెంలో...


మణుగూరులో...

సాగేనా..? ఎండేనా..?!



వెల వెలబోతున్న సాగర్ డ్యాం

● జాడలేని కృష్ణమ్మ పరవళ్లు..
● ఆందోళనలో 2.5 లక్షల ఎకరాల ఆయకట్టు రైతులు

ముందుగానే కురిసిన మూణ్నాలుగు చినుకులను చూసి అన్నదాతలు ఎంతగానో సంబరపడ్డారు. ఈ ఏడాది ఖరీఫ్ కరువు తీరినట్టేనని ఆనందపడ్డారు. కానీ.. ఆ సంతోషం ఎన్నో రోజులు నిలవలేదు. ఊరించిన వర్షాలు.. ఉసూరుమనిపించడంతో జలాశయాలు పూర్తిస్థాయిలో నిండలేదు. ఇక నాగార్జున సాగర్ ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ప్రాజెక్టు పరిధిలో వరుసగా మూడోసంవత్సరం కూడా కరువుబారిన పడుతుందా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

కూసుమంచి/ వైరా



ఖమ్మం జిల్లాలోని సాగర్ ఆయకట్టులో పెరుగుతున్న నారుమడులు

2.5 లక్షల ఎకరాలు..

ఖమ్మం జిల్లాలో సాగర్ ఎడమ కాల్వ పరిధిలో స్థిరీకరించిన ఆయకట్టు 2.5 లక్షల ఎకరాలు ఉంది. 16 మండలాల్లో పంటలు సాగవుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రెండేళ్లుగా సాగర్ నుండి నీరు విడుదల కాలేదు. ఈసారైనా వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఆశించిన అన్నదాతలకు నిరాశే మిగులుతుందా..? అనే అనుమానాలు కలుగుతున్నాయి.




వైరా రిజర్వాయర్‌లో 13 అడుగులు..

వైరా రిజర్వాయర్‌లో ప్రస్తుతం 13 అడుగుల నీటిమట్టం ఉంది. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 18.6అడుగులు. ఈ రిజర్వాయర్ కుడి, ఎడమకాల్వల కింద దాదాపు 25వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ పొలాల్లో పంటలు చేతికి రావాలంటే రిజర్వాయర్ ఒకసారి పూర్తిగా నిండి, వాటిని రైతులు వినియోగించుకున్న తర్వాత.. మరోసారి కూడా రిజర్వాయర్ నిండాల్సిన అవసరముంది. కానీ.. ఆ పరిస్థితి కనుచూపుమేరలో కన్పించటం లేదు. ప్రస్తుతం ఉన్న 13 అడుగుల నీటితో పంటల సాగు ఎలా పూర్తవుతుందనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది.

కర్ణాటక ప్రాజెక్టులు వదిలితేనే..

కర్ణాటక రాష్ట్రంలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులపైనే మన ప్రాజెక్టుల భవితవ్యం ఆధారపడి ఉంది. ఈ ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేస్తేనే.. సాగర్‌కు నీరొస్తుంది. ప్రస్తుతం ఆ ప్రాజెక్టులు నిండినప్పటికీ.. ఇన్‌ఫ్లో పెద్దగా లేకపోవడంతో ఆ రాష్ట్రం దిగువకు నీటిని వదలడం లేదు. ఆల్మట్టి సామర్థ్యం 1,705 అడుగులకు గానూ 1,704.72 అడుగుల నీరు నిల్వఉంది. నారాయణపూర్ సామర్థ్యం 1,615 అడుగులకు గానూ 1,614.17 అడుగుల మేర నీరు ఉంది. జూరాల ప్రాజెక్టులో 1,045 అడుగులకు గానూ 1037 అడుగులు, శ్రీశైలంలో 885 అడుగులకు గానూ 777.9 అడుగులు, నాగార్జున సాగర్‌లో 590 అడుగులకు గానూ.. 500.7 అడుగుల నీరు మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో.. ప్రాజెక్టులు ఎప్పుడు నిండుతాయో..? నీరు ఎప్పుడు విడుదలవుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.



వైరా రిజర్వాయర్

గతంలో సాగర్‌నీరు విడుదల చేశారిలా...

సంవత్సరం	సాగర్‌నీరు విడుదల చేసిన తేదీ
2005	ఆగస్టు 11
2006	ఆగస్టు 2
2007	ఆగస్టు 8
2008	ఆగస్టు 26
2009	సెప్టెంబరు 6
2010	సెప్టెంబరు 2
2011	ఆగస్టు 5
2012	అక్టోబరు 20
2013	ఆగస్టు 9
2014	ఆగస్టు 30
2015	విడుదల చేయలేదు
2016	విడుదల చేయలేదు

● చింతకాని మండలంలో ఎండిపోతున్న మొక్కజొన్న



వర్షాభావ పరిస్థితులతో చింతకాని మండలంలో వడబడిన పత్తి ●



గడ్డుకాలం!

● ముఖం చాటేసిన వరుణుడు
● అడపాదడపా చినుకులే.. జాడలేని భారీ వర్షాలు
● ఎండుతున్న పెసర, మొక్కజొన్న

● మున్ముందు పత్తికి పొంచి ఉన్న ముప్పు
● పలుచోట్ల బీళ్లుగానే పొలాలు
● ఇరుజిల్లాల్లో ఇదే దుస్థితి..



పెనుబల్లి రామచందర్‌రావు బంజరలో ఇలా..



కొణిజర్ల మండలం తణికెళ్లలోఎండిపోతున్న పెసర



వర్షాభావ పరిస్థితులతో చంద్రుగొండలో ఇలా..

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-ఖమ్మం/కొత్తగూడెం)

వరుణుడు ముఖం చాటేశాడు. పదిహేనురోజులుగా వాన జాడ కానరాలేదు. ఫలితంగా ఇరుజిల్లాల్లోని పంటలు ఎండుముఖం పడుతున్నాయి. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో కొన్ని పంటలు ఎండి పోయాయి. ఓవైపు వర్షాలు పడకపోవడం, మరో వైపు సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీరు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతు న్నారు. జూన్, జూలై నెలలో వర్షాలు సమృద్ధిగా కురిసినా... పక్షం రోజులుగా ఆశించిన వాన ల్లేకపోవడంతో పెసర, మొక్కజొన్న లాంటి పంటలు ఎండిపోతుండగా, మరో వారం రోజుల పాటు వర్షాలు పడకుంటే పత్తి పంట ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే నాగార్జునసాగర్ నుంచి సాగునీరు వస్తుందో రాదో తెలియక సతమవుతున్న రైతు వరుణదేవుడు కరుణ కోసం ఎదురు చూస్తున్నాడు. ఎన్నెస్పీ కింద ఆయకట్టు రైతులు పచ్చిరొట్టగా పెసర లాంటి పంటలను వేసుకు న్నారు. ఖమ్మం జిల్లాలో సాధారణ పంటల విస్తీర్ణం 2లక్షల35వేల 327హెక్టార్లు కాగా ఇప్పటి వరకు లక్షా 43వేల633హెక్టార్లలో సాగు చేశారు. ఇందులో పత్తిపంట లక్షా4వేల532హెక్టార్ల లో వేయగా, 8,912 హెక్టార్లలో పెసర పంటను, 2,930 హెక్టార్లలో మొక్కజొన్న, బావులు, బోర్ల కింద 14,018 హెక్టార్లలో వరి పంటలను వేశారు. వర్షాలు పడకపోవడంతో వేలాది హెక్టార్లలోని పంటలు ఎండిపోతున్నాయి. జూలైలో సాధారణ వర్షపాతం 272 మిల్లీమీటర్లు కాగా 203మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ నెలలో 24.5 మిల్లీమీటర్ల వర్షపాతం పడాల్సి ఉండగా ఇప్పటి వరకు 11.8 మిల్లీ మీటర్లు మాత్రమే పడింది. ఖమ్మం జిల్లాలో ఇప్పటికే సుమారు 4వేల హెక్టార్లలో పెసర పంట ఎండిపోగా, 400 హెక్టార్లలో మొక్కజొన్న ఎండిపోయింది.

ఇదీ పరిస్థితి..

గతేడాది మిర్చి మిగిల్చిన నష్టాలతో రైతులు పత్తి పంటపై మొగ్గు చూపారు. జూన్, జూలై నెలల ప్రథమార్థంలో ఖమ్మం జిల్లాతో పోలిస్తే భద్రాద్రి జిల్లాలో వర్షపాతం అధికంగానే నమోదైంది. ఆ తర్వాత వర్షాభావ పరిస్థితులు ఏర్పడటంతో పంటల సాగుపై ప్రభావం చూపింది. జూలై ద్వితీయార్థంలో వర్షాభావ పరిస్థితుల వల్ల కిన్నెరసాని, మూకమామిడి, గోదావరి పరివాహకం, తాలిపేరు, పెదవాగు ప్రాజెక్టుల పరిధిలో తప్ప ఎక్కడా ఆశించిన స్థాయిలో వరి సాగవ్వలేదు. గతేడాది ఇదే సమయానికి అరవై వేలఎకరాల్లో వరి సాగవ్వగా.. ఈ ఏడాది 40వేల ఎకరాలకే పరిమితమైందని అధికారులు చెబుతున్నారు.

అశ్వాపురంలో దారుణ పరిస్థితులు

జిల్లాలో వరి ఎక్కువగా సాగయ్యే మండలాల్లో అశ్వాపురం ఒకటి. ఇక్కడ సుప్రసిద్ధ తుమ్మల చెరువు కింద వేలాది ఎకరాల్లో వరి సాగవుతుంది. ఈ ఏడాది ఆశించనమేర వర్షాలు కురవకపోవడంతో వరి సాగు సగానికి సగం తగ్గింది. పొలాలు బీళ్లుగా దర్శనమిస్తున్నాయి. గత పదేళ్లల్లో ఎన్నడూ ఇలాంటి పరిస్థితులను చూడలేదని రైతులు చెబుతుండటం అక్కడి దుర్భర స్థితిని కళ్లకు గడుతోంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో...

ఉదయం పొడి వాతావరణం.. మధ్యాహ్నం ఎండ.. సాయంత్రం మబ్బులు.. అడపాదడపా చినుకులు.. ఇదీ గత పదిరోజులుగా జిల్లాలో నమోదవుతున్న వాతావరణం. చిరుజల్లులు పత్తి, ఆరుతడి పంటలకే మేలు చేకూర్చుతున్నాయని రైతులు వాపోతున్నారు. అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉత్సాహంతో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. మిగతా ప్రాంతాల్లో ఈ పరిస్థితి లేదు. మూకమామిడి, గోదావరి పరివాహకం, కిన్నెరసాని, పెదవాగు పరిధిలో ఆయకట్టు సాగవుతోంది. జూన్, జూలైల్లో వర్షాలు కురిసినా అవి.. పత్తి, పెసర, మినుము లాంటి ఆరుతడి పంటలకే ఉపయోగ పడ్డాయి. ఈ ఏడాది జిల్లాలో 59 సెం.మీ వర్షపాతం నమోదైంది. గతేడాది కంటే 90మి.మీటర్లు ఎక్కువ. దమ్మపేట మండలంలోనే పూర్తిస్థాయిలో నాట్లు పడ్డాయని అధికారులు చెబుతున్నారు.

వర్షాభావ పరిస్థితులు ఎక్కువగా ఉన్న మండలాలు..

- చింతకాని మండలంలో వేసిన 1100 ఎకరాల్లోని పెసర ఎండిపోతుండగా 1600 ఎకరాల్లో మొక్కజొన్న ఎండిపోయే పరిస్థితిలో ఉంది.
- కొణిజర్ల మండలంలో 2వేల ఎకరాల్లో పెసర ఎండుముఖం పట్టగా, వారం రోజుల్లో వర్షాలు పడకుంటే 20వేల ఎకరాల్లో పత్తి ఎండిపోయే ప్రమాదం ఉంది.
- కూసుమంచి మండలంలో 4వేల ఎకరాల్లో పెసర ఎండిపోతుండగా, 17 వేల ఎకరాల్లో పత్తి పంటకు ప్రమాదం పొంచి ఉంది.
- ఖమ్మం రూరల్ మండలంలో 800 ఎకరాల్లో పెసర ఎండిపోతుండగా, 325 ఎకరాల్లో మొక్కజొన్న వడబడుతోంది. 14,653 ఎకరాల్లో పత్తి ఎంపిపోయే అవకాశం ఉంది.
- తిరుమలాయపాలెం మండలంలో 3,750 ఎకరాల్లో పెసర వేయగా 2 వేల ఎకరాల్లో ఎండిపోయింది. 18వేల ఎకరాల్లో వేసిన పత్తికి ప్రమాదం వాటిల్లనుంది.
- నేలకొండపలి మండలంలో 2,100 ఎకరాల్లో పెసర వేయగా వెయ్యి ఎకరాల్లో ఎండిపోగా, మొక్క జొన్న 200 ఎకరాల్లో వేయగా ఆ పంట కూడా ఎండిపోతోంది. 4,900ఎకరాల్లోని పత్తి వర్షంపడకుంటే ఎండిపోనుంది.
- రఘునాథపాలెం మండలంలో వెయ్యి ఎకరాల్లో వేసిన పెసర ఎండిపోయే ప్రమాదం ఉండగా వర్షాలు పడకుంటే వేసిన 18,700 పత్తికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.



కరకగూడెంలో బీళ్లుగా పొలాలు



నేలకొండపల్లి మండలంలో వడబడిన పెసరచేను



సత్తుపల్లి మండలంలో వడబడుతున్న పత్తిచేను



మధిరలో వడబడుతున్న మొక్కజొన్న



కూసుమంచిలో వడబడిపోతున్న పత్తిపంట

అర్హులందరికీ ఆహార భద్రత కార్డులివ్వాలి: టీడీపీ

జూలూరుపాడు: దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులందరికీ తక్షణమే ఆహార భద్రత కార్డులను మంజూరు చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు యల్లంకి కృష్ణయ్య కోరారు. జూలూరుపాడులో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న అనేకమంది నిరుపేదలు కార్డులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యం రెవిన్యూ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నా.. సంబంధించిన వెబ్‌సైట్ ఓపెన్ కావడం లేదంటూ అధికారులు సాకులు చెపుతుండడంతో నిరుపేదలు అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైన రెవెన్యూ అధికారులు ఆహారభద్రత కార్డులను మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

కొనసాగుతున్న ఆడిట్

పాల్వంచ టౌన్: వారం క్రితం మునిసిపల్ కార్యాలయంలో చేపట్టిన ఆడిట్ కొనసాగుతోంది. పరిపాలన విభాగం, నల్లా కనెక్షన్స్, డెత్, బర్త్, వివిధ పథకాల ద్వార వచ్చిన గ్రాంట్లు, ఇంజనీరింగ్ విభాగాల్లో ఆడిట్ పూర్తి అయింది. శుక్రవారం టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల ఆడిట్‌ను జరిగింది. సీనియర్ అడిటర్ రవికుమార్, జమీరుద్దీన్ ఆడిట్ నిర్వహించారు.

అవస్థలే..

- అందుబాటులో ఉండని అధికారులు
- ఇన్‌చార్జ్ తహసిల్దారే దిక్కు
- ఆయనా సరిగా ఉండరు..
- ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు

సుజాతనగర్: పేరుకు మండలమైనా ప్రజలకు ఉపయోగం లేకుండా పోతోంది. సుజాతనగర్, రాఘవాపురం, సీతంపేట, గరీబ్‌పేట, సింగభూపాలెం, నర్సింహసాగర్, సర్వారం పంచాయతీలతో సుమారు 27వేల జనాభా కలిగిన సుజాతనగర్ మండలం ఏర్పాటై పది నెలలు కావస్తున్నా.. నేటికీ వనరులు సమకూరలేదు.

● అద్దెభవనంలో రెవెన్యూ కార్యాలయం ఏర్పాటు చేశారు. నేటికీ పూర్తిస్థాయి అధికారుల నియామకం జరగలేదు. ఇన్‌చార్జ్ తహసీల్దార్‌తోనే నెట్టుకొస్తున్నారు.

● హడావుడిగా కార్యాలయాలను ఏర్పాటు చేసి పూర్తిస్థాయి అధికారులను నియమించకపోవడం విమర్శలకు దారి తీస్తోంది.

● తమ పనుల కోసం రెవెన్యూ కార్యాలయానికి వివిధ గ్రామాల నుంచి వ్యయ ప్రయాసాలకోర్చి వచ్చిన వారు అధికారులు అందుబాటులో లేక నిరాశతో వెనుదిరుగుతున్నారు.

● రెవెన్యూ కార్యాలయంలో తరుచుగా జూనియర్ అసిస్టెంట్ తప్ప ఎవరు అందుబాటులో ఉండరని, తహసిల్దార్ ఎప్పుడో ఒకసారి మాత్రమే వచ్చి పోతుంటారని స్థానికులు చెబుతున్నారు.



సుజాతనగర్ తహసిల్దార్ కార్యాలయంలో ఖాళీ కుర్చీలు

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: గౌతమ్‌నంద
- పరమేశ్వరి: మాయామార్
- విశ్వరూప: వాసుకి
- మహేశ్వరి: దర్శకుడు

పాల్వంచ

- వెంకటేశ్వర ఫిదా
- వేణుగోపాల్ నక్షత్రం
- శాంతి గౌతమ్‌నంద

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
శనివారం డ్యూటీ డాక్టర్
సరళ

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 4న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 11న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)		క్యాబేజీ	30
టమోట	50	ఉల్లిగడ్డలు	15
పచ్చిమిర్చి	50	(రైతుబజారు)	
వంకాయ	40	గోరుచిక్కుళ్లు	30
బెండకాయ	40	చామగడ్డ	50
కాకరకాయ	40	అలుగడ్డ	20
బోడకాకర	180	క్యారెట్	80
బీరకాయ	30	తెల్లవంకాయ	30
దొండకాయ	15	తోటకూర	4
చిక్కుళ్లు	40	కొత్తిమీర	20
దోసకాయ	20	చుక్కకూర	3
సొరకాయ	12	బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302



ఎడవల్లి ప్రమాణ స్వీకారోత్సవ సభలో పాల్గొన్న ఆర్డీవో రవీంద్రనాధ్

సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలి

పాల్వంచ టౌన్: ప్రతిఒక్కరూ సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలని అలా సేవలందించే వారిలో ఎడవల్లి కృష్ణ ముందువరుసలో ఉంటారనడంలో అతిశయోక్తి లేదని కొత్తగూడెం ఆర్డీవో ఎంవి. రవీంద్రనాథ్ అన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎడవల్లి కృష్ణ, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం వర్తకసంఘం భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో మాట్లాడారు. ఎడవల్లి సమాజసేవలు చేస్తూ రాజకీయాల్లో రాణిస్తున్నారని, క్లబ్ అధ్యక్షులైన సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తరింపచేయాలని ఆకాంక్షించారు. ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ తాను క్లబ్‌లో సాధారణ సభ్యుడిగా 2002లో సభ్యత్వం తీసుకుని రెండుసార్లు క్లబ్‌అధ్యక్షుడిగా, క్లబ్ జోన్‌చైర్మన్, రీజయన్ చైర్మన్‌గా పనిచేశానని తన సొంత సొమ్ముతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. ఈ దఫా కూడ నా ఆధ్వర్యంలో క్లబ్ సేవలను మరింతగా విస్తరించి తాగునీరు సరిగా లేని ప్రాంతాల్లో బోర్ల సౌకర్యం కల్పించడంతోపాటు, పాఠశాలలో సమస్యలున్న పాఠశాలలను గుర్తించి అక్కడి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని, పేదలకు సేవలను విస్తరింపచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎడవల్లి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.

ఎన్నికల్లో లబ్ధికోసం కుట్రలు: 327 సంఘం

కేటీపీఎస్(పాల్వంచ):కొన్ని కార్మిక సంఘాలు గుర్తింపుసంఘ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు 327పైఅసత్యప్రచారాలు చేస్తున్నాయని ఐఎన్‌టీయూసీ అనుబంధ 327కేటీపీఎస్ కాంప్లెక్స్ కార్యదర్శి, రాష్ట్రనాయకుడు మజీద్ విమర్శించారు. శుక్రవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణపై ఎవరో వేసిన కేసును అంటగట్టి ఎన్నికల్లో తమ ఓటుబ్యాంక్ గండికొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తెలంగాణ వ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తి సరఫరా కేంద్రాల్లో 327ఎదురులేని శక్తిగా ఉందన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రకటనలను మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో రాష్ట్రనాయకుడు సంగెం సుధీర్ నాయకులు అప్పారావు, పాశంరవిబాబు, రామారావు, సాంబమూర్తి, మహేందర్, వీరనారాయణ, కరుణాకర్‌రెడ్డి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గుర్తింపు సంఘ ఎన్నికల ప్రచారంపై విలీన ప్రభావం

కేటీపీఎస్(పాల్వంచ): విద్యుత్ సంస్థల్లో తొలిసారి నిర్వహించతలపెట్టిన గుర్తింపు సంఘ ఎన్నికలపై విలీన ప్రభావం పడింది. ప్రభుత్వం ఇటీవల కాంట్రాక్టు కార్మికులను విలీనం చేసుకుంటూ ఉత్తర్వులు ఇవ్వడంతో కార్మికులు సంబరాలు చేసుకున్నారు. వేడి చల్లారక ముందే కోర్టుకేసు పేరిట విలీన ప్రక్రియపై జాప్యం జరిగింది. దీంతో గుర్తింపు ఎన్నికల కోసం సాగిన వేడి చల్లారింది. కార్మికుల వద్దకు వెళ్లి ఓట్లు ఎలా అడగాలో అర్దంకాని పరిస్థితిలో కార్మిక సంఘాల నేతలు ఉన్నారు. విద్యుత్ సంస్థల్లో అత్యధికంగా ఓట్లు కలిగిన కేటీపీఎస్‌లోనే ఈపరిస్థితి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా మిగతా విద్యుత్ కేంద్రాల్లో పరిస్థితి ఎలాఉందో అర్దంచేసుకోవచ్చు. కార్మిక సంఘాలపై కార్మికులు ఆగ్రహించే పరిస్థితి ఉండటంతో నేతలు కార్మికుల వద్దకు ఎలా వెళ్లాలనే ఆలోచనలో పడ్డారు.

రామవరం వాసులకు పొజిషన్ ఇవ్వాలి

- టీడీపీ నేత కోనేరు ● రణభేరి దీక్షలకు మద్దతు

కొత్తగూడెం టౌన్: కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం ప్రాంతంలో ఉంటున్న నివాసితులకు ప్రభుత్వం తక్షణమే పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోనేరు సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం రామవరంలో సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన రణభేరి దీక్ష శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. పట్టణ ప్రజల ఇళ్లకు క్రమబద్ధీకరణ కోసం తాను టీడీపీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఆమరణ దీక్షకు పూనుకుంటే టీఆర్ఎస్ ప్రభుత్వం దిగివచ్చి జీవో నెంబర్ 171ను మంజూరు చేసిందన్నారు. రామవరం పట్టణ ప్రజలకు పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరయ్యే వరకు టీడీపీ కూడ ఉద్యమం చేపట్టి అందరినీ భాగస్వామ్యం చేస్తుంద న్నారు. ఇళ్ల క్రమబద్ధీకరణ, రామవరంలో పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వడంలో ప్రస్తుత ఎమ్మెల్యే జలగం వెంకటరావు విఫలమయ్యారని విమర్శించారు. శిబిరాన్ని సందర్శించిన వారిలో టీడీపీ నాయకులు, మునిసిపల్ వైస్‌చైర్మన్ రావి రాంబాబు, గుగులోత్ కృష్ణ, స్టీవెన్, గోపిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమానికి కదలిరావాలి

సమస్యల పరిష్కారం కోసం జరుగుతోన్న ప్రజా ఉద్యమాలపై స్పందించకుండా నిర్లక్ష్యం చేస్తున్న టీఆర్ఎస్‌కు పతనం తప్పదని కొత్తగూడెం మునిసిపల్ సీపీఐ పక్ష నాయకుడు మునిగడప వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ పాటి మోహన్ అన్నారు. రామవరం ప్రజల సమస్యల పరిష్కారం కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన జన ఘోషపై రణభేరి తొమ్మిదోరోజు దీక్షలను శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రజా ప్రతినిధులు వెంకటేశ్వర్లు, మోహన్ మాట్లాడారు. మునిసిపల్‌శాఖలో రూ.12కోట్లు అభివృద్ధి నిధులున్నా అధికారులు వాటిని వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టకుండా తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. రామవరం పరిధిలోని ఆరు వార్డుల్లో పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ ఈ వార్డుల వైపు కన్నెత్తి చూసిన పాపానపోవడంలేదన్నారు. కొత్త ఇళ్లకు ఇంటి నెంబర్లు, పొజిషన్ సర్టిఫికెట్లు సమస్య పరిష్కరించాలని ప్రజలు ఘోషిస్తుంటే కనీసం స్పందించడంలేదన్నారు. దీక్షల ప్రారంభ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు బరిగెల సాయిలు, గుత్తుల సత్యనారాయణ, వై. శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, స్థానిక నాయకులు పెయ్యాల రంగారావు, పిట్టల రాంచందర్, షేక్ ఫయ్యాం, షేక్ షమీమ్, సయ్యద్ పాషా, డి. సందీప్, షేక్ అబ్దుల్ ఖయ్యాం, దిలీప్, గుప్తా పాల్గొనగా వివిధ బస్తీలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.



శిబిరంలో మాట్లాడుతున్న కోనేరు సత్యనారాయణ



తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న సూపర్‌వైజర్ సుధతి బృందం

సీతంపేటబంజరలో తల్లిపాల వారోత్సవాలు

సుజాతనగర్: తల్లిపాల ప్రాముఖ్యతపై సీతంపేటబంజరులో శుక్రవారం అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుధతి ఆధ్వర్యంలో సీతంపేట బంజరు గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. తల్లిపాలు పసిపిల్లలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయని, శిశవు పుట్టిన రోజునుంచే ముర్రిపాలు అందించాలన్నారు. అప్పుడే పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతంగా ఎదుగుతారన్నారు.ఈ వారోత్సవాల్లో ఏఎన్ఎంలు సునీత, మాధవి, ప్రమీల, కళావతి, శారద, నిర్మల, హేమలత, వీరమ్మ, సుమిత్ర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

కొత్తగూడెం క్రైం: మహిళను కత్తితో బెదిరించి ఆమె మెడపై ఉన్న బంగారు గొలుసును దోచుకెళ్లాడు. ఈసంఘటన కొత్తగూడెం పట్టణం కూలీలైన్ ప్రాంతంలో శుక్రవారం జరిగింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. కూలీలైన్ ఏరియాకు చెందిన రఘురాం, మంగాదేవి దంపతులు. శుక్రవారం ఉదయం మంగాదేవి ఇంటి వెనుక పని చేసుకుంటుండగా గోడ దూకి ఓ వ్యక్తి ఇంట్లో ప్రవేశించాడు. ముఖానికి వస్త్రం కట్టుకుని కత్తిని మెడపై పెట్టి 'మీ ఇంట్లో బంగారం ఎక్కడ ఉందో చెప్పాలంటూ' బెదిరించాడు. హడలిపోయిన ఆమె కేకలు వేయడంతో మెడపై ఉన్న ఏడు తులాల బంగారు గొలుసును లాక్కెళ్లాడు. ఆమె భర్త రఘురాం ఫిర్యాదు మేరకు మూడో టౌన్ ఎస్సై శ్రీధర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణవ్రతం

● దేవాలయాల్లో సందడి.. ● మహిళల పూజలు ● సామూహిక కుంకుమార్చనలు ● పెద్దమ్మతల్లికి అభిషేకం


జూలూరుపాడు: వెంగన్నపాలెం సాయిబాబా ఆలయంలో వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

కొత్తగూడెం సాంస్కృతికం: శుభప్రధమైన శ్రావణ మాసాన్ని పురస్కరించు కుని శుక్రవారం కొత్తగూడెంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు వైభవంగా వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. శ్రీలక్ష్మి చిత్రపటాలను శోభాయమానంగా అలంకరించి భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టాశ్వర్యాలు, విద్యాబుద్దులు సిద్దించాలని వేడుకున్నారు. ఉపాధ్యాయినులు పిండివంటలుసమర్పించారు. వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. శ్రీరాగా పాఠశాల, మాస్టర్ ఈకే విద్యాలయం, గౌతమ్ మోడల్ స్కూల్, ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల తదితర పాఠశాలలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

జూలూరుపాడు: మండలంలోని పలు గ్రామాల ఆలయాల్లో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. వెంగన్నపాలెం షిర్డీసాయిబాబా ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన మహిళలు వ్రతాల్లో పాల్గొన్నారు. అనేక మంది మహిళలు తమ ఇళ్లల్లోనూ వ్రతం చేసుకున్నారు. గుండెపుడి, పిఎన్‌పురం, పాపకొల్లు, జూలూరుపాడు, తదితర గ్రామాలలోని ఆలయాల్లో భక్తులు పూజలు జరిపారు. సాయిబాబా ఆలయంలో పూజారి శ్రీశైలపతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.


కొత్తగూడెం: పాఠశాలలో పూజల్లో పాల్గొన్న విద్యార్థులు


పాల్వంచ: పెద్దమ్మతల్లికి అభిషేకం

పాల్వంచ టౌన్: శ్రావణమాస రెండో శుక్రవారాన్ని పురస్కరించుకుని గాంధీనగర్‌లోని శ్రీ ముత్యాలమ్మతల్లి వరలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున ఆలయంలో వరలక్ష్మి వ్రతపూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని కరెన్సీతో అలంకరించారు. ఆలయ పూజారి గడ్డం భాస్కర్‌రాజ్ శ్రావణ పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ పుట్టినరోజు కావడంతో భక్తులు వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకుంటారని వివరించారు. ఈ వ్రతం చేయడం వల్ల అష్టఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గంగపురి నాగేశ్వరరావు, కేశుపాక వెంకటేశ్వర్లు, మొగలయ్య, ఏడుకొండలు, జి. నాగరాజు, కె. సంఘమిత్ర జి. భువన శ్రీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో అభిషేకం

పాల్వంచ రూరల్: పెద్దమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం పంచామృతాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలతో హారతి సమర్పించి దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకం చేశారు. అనంతరం శ్రావణ మాసం వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా దేవాలయం ఆవరణలో మహిళలు సామూహిక సహస్ర కుంకుమార్చన వైభవంగా చేశారు. మహిళా భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాదం చేశారు.ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు, దేవస్థానం అధ్యక్షులు కోడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న డీఎంహెచ్‌వో దయానందస్వామి, భద్రాచలం ఆర్డీవో శివనారాయణరెడ్డి

ప్రసాదరావు భౌతికకాయాన్ని సందర్శించిన అధికారులు

కొత్తగూడెం క్రైం: కొత్తగూడెంలో హఠాన్మరణం పొందిన పినపాక తహసీల్దార్ పొన్నెకంటి ప్రసాదరావు భౌతికకాయాన్ని శుక్రవారం పలువురు అధికారులు సందర్శించి, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జేసీ రాం కిషన్, డీఆర్‌వో, ఎస్.కిరణ్‌కుమార్, డీఎంహెచ్‌వో దయానందస్వామి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, భద్రాచలం ఆర్డీవో శివనారాయణరెడ్డి, తహసీల్దార్లు అశోకచక్రవర్తి, సునీల్‌కుమార్, స్వామి, నాయకులు కూనంనేని సాంబశివరావు, ఎడవల్లి కృష్ణ,జివికె.మనోహర్, సిపిఐ సాబీర్‌పాషా, గొల్లపల్లి దయానంద్, ఎమ్మార్పీఎస్, బహుజన సమాజ్‌పార్టీ నాయకులు నివాళులు అర్పించారు.

ఎమ్మెల్యే వెంకట్రావ్ ఫోన్‌లో పరామర్శ

పినపాక తహసీల్దార్ పొన్నెకంటి ప్రసాదరావు మృతి విషయాన్ని తెలుసు కున్న ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఫోన్‌లో కుటుంబసభ్యులను పరామర్శించారు.

కోతులతో భయం..భయం



రహదారిపై గుంపుగా తిరుగుతున్న కోతులు

జూలూరుపాడు: రహదారి ఒంటరిగా నడిచే పరిస్థితి లేదు. వృద్ధులు, చిన్నారులు భయం భయంగా గడపాల్సిన దుస్థితి. ఇళ్లల్లోను రక్షణ కరవు. ఇంటి పైకప్పులు, సామగ్రి ధ్వంసం.. తీరాచూస్తే కోతులచేష్టలు పరాకాష్టకు చేరుకున్న పరిస్థితి. కోతులు జనం మీదకు ఎగబడి గాయపరుస్తుండడంతో అనేక మంది ఆసుపత్రి పాలౌతున్నారు. వీటిని నియంత్రించడానికి అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. జూలూరుపాడు, వెంగన్నపాలెంలో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే పోయే వారి మీదకు ఎగబడడం, జనం చేతుల్లోని వస్తువులను లాక్కెళ్లడం, ఇళ్లల్లో చొరబడి విధ్వాంసాలు సృష్టించడం వంటి చేష్టలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వీటి ఆగడాలతో రెండు గ్రామాల ప్రజలు బీతెల్లిపోతున్నారు. రహదారి పక్కనుండే పండ్లు, కూరగాయలు, కిరాణా దుకాణాల్లో చొరబడి సామాగ్రిని చిందరవందర చేస్తున్నాయి. పండ్లు, కూరగాయాలను ఎత్తుకెళ్ళడంతో పాటు, కిరాణా దుకాణాల్లో పప్పులను కూడా నాశనం చేస్తుండడంతో ఏమి చేయలేని స్థితిలో వ్యాపారులు కొట్టుమిట్టాడుతున్నారు.కోతుల ఆగడాలను అరికట్టాలని ప్రజలు పలుమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినప్పటికి వారు స్పందించకపోవడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమౌతుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతున్నారు.


ఓ ఇంటి రేకుల షెడ్‌పై...

నియంత్రించాలి



కోతులు దాడులు చేసి గాయపరుస్తున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు వాటిని నియంత్రించే చర్యలు తీసుకోవడం లేదు. కోతుల బెడదతో రహదారిపై నడవలేని పరిస్థితి నెలకొంది. ఇకనైనా ప్రజాప్రతినిధులు స్పందించాలి.

- కాశిమళ్ల మాధవి, జూలూరుపాడు

ఇబ్బందులు పడుతున్నాం..



కోతుల బెడదతో అందరం ఇబ్బందులు పడుతున్నాం. ఇళ్లల్లోకి చొరబడి దొరికిన వస్తువులను ఎత్తుకుపోతున్నాయి. ఇళ్లల్లోకి చొరబడి విధ్వాంసాలకు పాల్పడుతున్నాయి. వీటి బెడద అధికం కావడంతో భయం.. భయంగా ఉంటున్నాం. వాటిని అటవీ ప్రాంతంలోకి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలి.

- చిలుకూరి స్వరూప

9న ఆదివాసీ దినోత్సవ సదస్సు

ఇల్లెందుటౌన్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఈనెల తొమ్మిదిన ఇల్లెందు పట్టణంలోని షాదీఖానాలో సదస్సు నిర్వహిస్తున్నట్లు న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు యదళ్ళపల్లి సత్యం తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో షెడ్యూల్డ్ ప్రాంతాల్లో విధ్వంసం జరుగుతందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇల్లెందు సినిమా

కళాంజలి	- ఫిదా
లలిత్ కళామందిర్	- గౌతమ్‌నంద
శ్రీ సీతారామ	- వాసుకి

వృక్షాలతోనే భావితరాలకు భరోసా

ఇల్లెందురూరల్: అడవుల సంరక్షణతోనే భావితరాలకు భరోసా లభిస్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రొంపేడ్ పంచాయతీ 21ఫిట్ ఏరియాలో ఐకేపీ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య, గ్రంథాల య సంస్థ చైర్మెన్ దిండిగాల రాజేందర్, జెడ్పీటీసీ చంద్రఅరుణ, స్థానిక సర్పంచ్ సూర్ణపాక పార్వతీలు మొక్కలు నాటారు. డ్వాక్రా మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ అంతరించిపోయిన అడవులను పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హరితహారం పథకం ద్వారా మొక్కలు నాటి అడవులను పెంచాలని సంకల్పించినట్లు పేర్కొన్నారు. ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ తాటి భిక్షం, ఎంపీడీవో కనకదుర్గ, ఐకేపీ దుర్గారావు, ఎంపీటీసీ పూనెం సురేందర్, మండల రాము, సిలివేరు సత్యనారాయణ, సదానందం, హరికృష్ణ, భార్గవ్, పంచాయతీ కార్యదర్శి మహేష్, సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ రవి పాల్గొన్నారు.

హరితహారంలో జాయింట్ కలెక్టర్ రాంకిషన్



మొక్కలు నాటుతున్న జేసీ రాంకిషన్

హరితతెలంగాణే లక్ష్యం: జేసీ

హరితతెలంగాణ సాధనే అందరీ లక్ష్యంగా పనిచేయాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాంకిషన్ కోరారు. శుక్రవారం ఇల్లెందు మండలంలో జాయింట్ కలెక్టర్ రాంకిషన్ విస్తృతంగా పర్యటించారు. జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీబీఆర్ రైస్‌మిల్లులో చేపట్టిన హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా పలు పెట్రోల్‌బంక్‌లలో, గ్యాస్ గోడౌన్‌లలో, హరితహారం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. మానవ కోటికి ప్రాణవాయువును ఇస్తున్న మొక్కలను సంరక్షించుకోవడం అందరీ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఊకె అబ్బయ్య, డీఎస్‌వో అమృతరెడ్డి, తెలంగాణ సివిల్ సప్లై డీఎం ప్రసాద్‌రావు, మునిసిపల్ చైర్‌పర్సన్ మడతరమా, వెంకట్‌గౌడ్, తహసీల్దార్ శ్రీనివాసులు, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జుగల్‌కిషోర్‌ఖండెల్‌వాల్, నాయకులు నారాయణదాస్ లాహోటీ, అభిమన్యూ సాహు, సతీష్‌సాహు, నందుబట్వాడ్, రాధాకృష్ణలాహోటీ, రాచర్ల వెంకటేశ్వర్లు, తాటిపల్లి సుబ్బారావు, డాక్టర్ రవికుమార్, డాక్టర్ సుధాకర్, వ్యామసాని జనార్దన్, సుధీర్‌తోత్లా తదితరులు పాల్గొన్నారు.



హరితహారంలో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

టేకులపల్లి

అధికారుల సమాచారం

తహసీల్దార్	9701346975
ఎంపీడీవో	9440906941
ఎంఈవో	9849553542
పోలీసు సీఐ	9440795336
విద్యుత్‌శాఖ ఏఈ	9440811562
వ్యవసాయఏఈ	9989522623
ప్రాథమిక వైద్యాధికారి	8106207761
టేకులపల్లి ఎస్‌ఐ	9440904293
బోడు ఎస్‌ఐ	9440904294
ఐటీడీఏ ఏఈ	8499004400
పశువైద్యాధికారి	8790997845
ఇరిగేషన్ ఏఈ	9652177633
కేవోసీ పీవో	9491144358

అధిక ఫీజులను నియంత్రించాలని ధర్నా

ఇల్లెందురూరల్: అధిక ఫీజుల వసూళ్ళపై కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గౌతమ్‌బుద్ద ఐటీఐ కళాశాల ముందు శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దాస్యం ప్రమోద్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎండీ.యాకూబ్‌పాషలు మాట్లాడుతూ వివిధ రకాల ఫీజుల పేరుతో ఐటీఐ కళాశాల యాజమాన్యం విద్యార్థుల వద్ద నుంచి దోపిడీకి పాల్పడుతుందని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేసిన కళాశాల యాజమాన్యంలో మార్పురాలేదని తెలిపారు. కళాశాలలో చదువుతున్న పేదవిద్యార్థులు కళాశాల యాజమాన్యం తీరువల్ల ఇబ్బందులుపడుతున్నారని ధ్వజమెత్తారు. తక్షణమే ఐటీఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇసుకల వెంక న్న, రాజేంద్రప్రసాద్, చోటు, సుబ్బాని, ఆజీం. పాష, రాజమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అర్హులైన పేదలందరికీ డబుల్‌బెడ్‌రూం ఇవ్వాలని విద్యార్థులకు సకాలంలో ధ్రువీకరణ పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు.



వినతి అందజేస్తున్న నాయకులు

మన్యం చట్టాలకు తూట్లు పొడుస్తున్న అధికారులు

టేకులపల్లి: ఏజెన్సీ చట్టాలకు అధికారులు తూట్లుపొడుస్తున్నారని టీఎస్ టీటీఎఫ్ మండల అధ్యక్షులు వి.రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. టేకులపల్లిలో శుక్రవారం జరిగిన మండల సమావేశంలో ఆ యన మాట్లాడారు. ఏజన్సీ ప్రాం తం లోని నర్సాపురం పాఠశాలలో గిరిజనేతర ఉపాధ్యాయునికి పదోన్నతి ఇవ్వటాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 8న కొత్తగూడెం డీఈవో కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. దసరా సెలవుల్లో పదోన్నతులు, బదిలీలు నిర్వహిం చాలని డిమాండు చేశారు.

మంచినీటి చెరువువద్ద బతుకమ్మఘాట్ నిర్మాణం

ఇల్లెందుటౌన్: ఇల్లెందులపాడు మంచినీటి చెరువువద్ద బతుకమ్మఘాట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు శుక్రవారం మునిసిపల్ చైర్‌పర్సన్ మడతరమా, కో ఆప్షన్ సభ్యుడు మడతవెంకట్‌గౌడ్‌లు బతుకమ్మ ఘాట్ నిర్మించే చెరువు ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఐబీ అధికారులతో ఘాట్ నిర్మాణంపై చర్చలు జరిపారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోటా నిధులు సుమారు రూ.20లక్షలతో బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి ఐబీ అధికారులు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దసరా నాటికి చెరువు ప్రాంతంలో బతుకమ్మను నిమజ్జనం చేసేందుకు ఘాట్ సిద్ధం కానున్నట్లు ఐబీ అధికారులు తెలిపారు.

కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణ

చంద్రుగొండ: కురుమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్య క్షుడిగా సీతాయిగూడెం గ్రామానికి చెందిన చెన్నం రామకృష్ణను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.మల్లేష్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నూతనంగా ఎంపికైన రామకృష్ణ విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో సంఘం బలోపేతానికి కృషిచేస్తానన్నారు.



చెన్నం రామకృష్ణ

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం

సంప్రదాయబద్ధంగా వరలక్ష్మీ వ్రతాలు

భక్తిశ్రద్ధలతో మహిళల పూజలు

ఇల్లెందురూరల్: మండలంలోని వివిధ ఆలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. శ్రావణమాసంలో వచ్చే శుక్రవారం కావడంతో ఆలయాల్లో మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు. చెరువుకట్ట పెద్దమ్మతల్లి ఆయలం, అయ్యప్ప స్వామి టెంపుల్, జేకే కాలనీ, సుభాశ్‌నగర్, 21 ఫిట్ ఏరియా, ఆంజనేయపురం, శివాలయం, సువర్చల ఆంజనేయ స్వామి, సీతారామ ఆలయాలకు మహిళలు తరలివచ్చి పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో వచ్చే మొదటి శుక్రవారం కావడంతో లక్ష్మీదేవి పూజ, వరలక్ష్మీ వ్రతాలు చేశారు.

ఇల్లెందుటౌన్: శ్రావణమాస శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఈ వేడుకలు శుక్రవారం ఇల్లెందు పట్టణంలో జరిగాయి. పట్టణంలోని గృహాలతోపాటు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చారు. పట్టణంలోని శివాలయం, సాయిబాబా ఆలయం, హరిహరక్షేత్రం, రాందేవ్‌బాబా ఆలయం, స్టేషన్‌బస్తీలోగల గణేష్‌టెంపుల్ ఆలయాల్లో మహిళలు కన్నుల పండుగతో వ్రతాలు చేపట్టారు. అష్టఐశ్వర్యాలు, సకలభోగభాగ్యాలు కలగాలని వ్రతాలు చేపట్టారు.



ఆలయాల్లో మహిళల పూజలు



వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

ఘనంగా తీజ్‌వేడుకలు ప్రారంభం



సంప్రదాయకంగా కాళ్లుకడుగుతున్న దృశ్యం

ఇల్లెందుటౌన్: లంబాడాల పవిత్రమైన తీజ్‌వేడుకలు శుక్రవారం ప్రారంభించారు. ఇల్లెందు పట్టణంలోని 2వ వార్డు కోర్టు ఏరియాలో ఈ వేడుకలను ఏర్పాటుచేశారు. మొదటిరోజు శుక్రవారం సేవాలాల్ పూజలు నిర్వహించారు. తీజ్‌వేడుకల్లో వినియోగించేందుకు గోధుమలను ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ధరావత్‌కృష్ణ, సేవాలాల్ కార్యదర్శి అజ్మీర రవినాయక్ మాజీ సైనికుడు), మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు అజ్మీర రవినాయక్ మాట్లాడుతూ 11రోజులపాటు ఈ వేడుకల ను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.